


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 252 • పేజీలు : 8 • మంగళవారం 4 జూన్ 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati



# నేడే ఎన్నికల ఫలితాలు

- ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియ
- ఈ ఎన్నికల్లో ఓటేసిన 64.2 కోట్ల మంది భారతీయులు
- ఓటేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపిన ఈసి
- 31.2 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగం
- అవాంఛనీయ ఘటనలు జరగకుండా పక్కా చర్యలు
- కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీగా బలగాల మొహరింపు
- భద్రతా వలయంలో ఏపీ..భారీగా కేంద్రబలగాలు
- మద్యం దుకాణాల మూసివేతకు ఆదేశాలు
- కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్ కుమార్

## అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

**న్యూఢిల్లీ,జూన్ 3 :** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 64.2 కోట్ల మంది ఓటు వేయడంతో మనం ప్రపంచ రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. మంగళవారం వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం ఉత్కంఠగా ఎదురు చూస్తోంది. ఈ సమయంలో మిగతా 7లో

## ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు

# రాక..

- సీఎం..సీఎం అంటూ కార్యకర్తల నినాదాలు
- శక్తిని రేపటివరకు దాచుకుందామని సూచన..
- ట్విట్టర్‌లో సైకిల్‌పై ఉన్న చంద్రబాబు ఫోటో షేర్
- ఏజెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం
- ఇక ఏపీలో ఎన్డీయే కూటమిదే విజయమం
- కౌంటింగ్ అల్లర్లపై అప్రమత్తంగా ఉండాలి




**అమరావతి, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** తెదేపా అధినేత చంద్రబాబు రాకతో మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో సందడి నెలకొంది. పోలింగ్ ముగిశాక తొలిసారి పార్టీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు నేతలు ఘన స్వాగతం పలికారు. ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఒక్కసారిగా సీఎం మిగతా 7లో

## భారీగా పెరిగిన టోల్ చార్జీలు



**న్యూఢిల్లీ,జూన్ 3 :** వాహనదారులకు అలర్ట్.. టోల్ ఛార్జీలు భారీగా పెరిగాయి. దేశవ్యాప్తంగా టోల్ ఛార్జీలు సగటున 5 శాతం పెరిగాయి. పెరిగిన ధరలు ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. అయితే.. పెరిగిన టోల్ రేట్లు మార్చి 31, 2025 వరకు అమల్లో ఉంటాయి. టోల్ ఛార్జీలు లేకుండా చేస్తామన్న కేంద్ర మంత్రి గడ్కరీ హామీలు అమలు కావడం లేదు. రహదారులను విస్తరిస్తున్నందున మిగతా 7లో

## కవిత కస్టడీ పొడిగింపు

- లిక్కర్ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం
- ఛార్జిషీటులో పేర్కొన్న ఈడి
- మళ్లీ తిరిగి జూన్ 7న కవితపై సీబిఐ చార్జ్‌షీట్ దాఖలు



## ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి

- ప్రత్యేకంగా కవరేజ్ చేస్తున్న అంతర్జాతీయ మీడియా




**న్యూఢిల్లీ, జూన్ 3 :** భారత ఎన్నికల ప్రక్రియల ప్రధాన ఘట్టమైన ఓట్ల లెక్కింపుపై ఇప్పుడు అంతా ఆసక్తిగా గమనిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 60కిపైగా దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన మిగతా 7లో

## రైతులకు శుభవార్త..



- మీ వద్దకే అధికారులు..!
- ఈ కేవైసీ చేసుకో వడానికి స్పెషల్ డ్రైవ్
- జూన్ 5 నుంచి జూన్ 15 వరకు డ్రైవ్

**న్యూఢిల్లీ,జూన్ 3 :** కేంద్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్ఠాత్మకంగా పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింది మిగతా 7లో

## 4వేల కోట్లపై ఆంక్షలు విధించాలి

- కాంట్రాక్టర్ల కోసం జగన్ అప్పలు
- ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఎక్కువ శాతం అప్పలు
- అధికారులపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి అచ్చెన్న లేఖ



**అమరావతి,జూన్ 3 (ఆంధ్రపత్రిక):** తమ అనుంగ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ఇష్టానుసారం అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందంటూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు కేంద్ర మిగతా 7లో



## కూటమిదే విజయం

- ఐదేళ్ల నిరీక్షణకు నేటితో తెర
- ప్రజల కష్టాలకు ఇక మోక్షం
- గంటా శ్రీనివాసరావు

**విశాఖ,జూన్ 3 (ఆంధ్రపత్రిక):** ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలకు నేటి ఫలితాలతో మోక్షం లభించబోతోందని తెదేపా నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

## సోషల్ మీడియా వేదికగా హెచ్చరికలు..



- బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు
- రౌడీ షీట్లు ఓపెన్ చేయటం, పీడీ యాక్ట్ ప్రయోగించడం వంటి కఠిన చర్యలు
- ఉద్రిక్తత సృష్టించే పోస్టులు ఎవరి ప్రోద్బలంతో పెడుతున్నారో కూడా విచారణ చేస్తా..
- నిరంతరం నిఘా పెట్టామని తెలిపిన డిజిపి

**అమరావతి, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** సోషల్ మీడియా వేదికగా బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మిగతా 7లో

## ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్
- 8.30 నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు
- రాష్ట్రానికి 119 మంది అబ్జర్వర్ల నియామకం
- లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్
- అదనపు ఏజెంట్‌ను నియమించుకునే వెసలుబాటు
- ఏపీ సీఈవో ముకేశ్ కుమార్ మీనా వెల్లడి




**అమరావతి, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఏపీ సీఈవో ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని లెక్కింపు కేంద్రాలకు స్వయంగా మిగతా 7లో

## ఏపి రాజధాని ఏది..?



- హైదరాబాద్‌తో తెగిన రాజధాని బంధం
- జూన్ 2 తో ముగిసిన ఉమ్మడి ఒప్పందం
- ఇక నుంచి తెలంగాణకు శాశ్వత రాజధాని హైదరాబాద్

**అమరావతి, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య పదేళ్లపాటు కొనసాగిన ఉమ్మడి రాజధాని హైదరాబాద్ బంధానికి తెంపడింది. జూన్ 2తో ఉమ్మడి మిగతా 7లో

## పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారం..



- ఈసి నిర్ణయాలపై జోక్యం చేసుకోలేమన్న సుప్రీం
- వైకాపా పిటిషన్‌ను తోసిపుచ్చిన న్యాయస్థానం..
- సుప్రీంకోర్టులో వైకాపాకు మరోమారు నిరాశ

**న్యూఢిల్లీ,జూన్ 3 :** వైకాపాకు మరో ఎదురుదెబ్బ తగలింది. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు వ్యవహారంలో ఇసి నిర్ణయాలపై జోక్యం చేసుకోలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం నియమాలపై జోక్యం చేసుకోబోమన్న హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్వర్వులపై మిగతా 7లో



## పిన్నెల్లికి సుప్రీం షాక్..

- పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై సుప్రీంకోర్టు ఆంక్షలు
- కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లొద్దని ఆదేశాలు
- కౌంటింగ్ అల్లర్లపై అప్రమత్తంగా ఉండండి

**అమరావతి,జూన్ 3 (ఆంధ్రపత్రిక):** వైకాపాకు చెందిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సుప్రీంకోర్టు షాక్ మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# తల్లిభాషపై దృష్టి పెట్టండి

"కాకి పిల్ల కాకికి ముద్దు" అన్న చందాన,ఎవరి భాష వారికి ఇష్టమే. మాతృమూర్తి,మాతృభూమి, మాతృభాషను నిత్యం కొలిచే సంప్రదాయం మన సంస్కృతిలోనే ఉంది.కాల ప్రవాహంలో,జీవనగమనంలో చాలామంది ఈ మూడింటికీ దూరమవుతున్నారు.కాటుక కంటి నీరు చనుకట్టు పయింబడ.. ముగ్గురు అమ్మలూ ఏడ్చే పరిస్థితులే కాన వస్తున్నాయి. తెలుగు భాషా సంస్కృతులు పరాయిభూముల్లోనే పరిఢ విల్లుతున్నాయి.ఉద్యోగ ఉపాధి కోసం విదేశాల్లో నివసిస్తున్న తెలుగువారు నిత్యం తెలుగుతల్లిని గుండెల్లో నిలుపుకునేలా కార్యక్రమాలు చేపడుతూ ఉండడం అభినందనీయం.ఎంత ఎంత ఎడమైతే... అంత తీపి కలయిక అన్నట్లుగా,ఏదో ఒక రూపంలో తల్లి భాషకు దగ్గరయ్యే కృషి విదేశాల్లో ఉన్న తెలుగువారు చేస్తున్నారు. కవులను,కళాకారులను ఇక్కడ నుంచీ అక్కడకు పిలుపించుకుని మన పద్యాలు,అవధానాలు, వాగ్గేయకార కీర్తనలు,కూచిపూడి నృత్యాలు,భువన విజయరూపకాలకు పట్టం కడుతున్నారు.కొన్ని దశాబ్దాల నుంచి తల్లిపాలకు,తల్లిభాషకు చాలా వరకూ దూరమవుతున్నాం.మన దేశాన్ని దోచేద్దామని వచ్చిన బ్రౌన్ దొర గుండెను సైతం మన పద్యం దోచేసింది.దొరగారు వేమన్న వెర్రిలో పడిపోయాడు.తమిళవారు మహాకవిగా భావించే సుబ్రహ్మణ్యభారతికి తెలుగువంటి తీయనైన భాష ఇంకొకటి లేనేలేదని అనిపించింది.శ్రీకృష్ణదేవరాయల పితృభాష తుళు.కానీ మాతృభాష తెలుగేనని చరిత్రకారులు చెబుతున్నారు."దేశ భాషలందు తెలుగు లెస్స" అని శ్రీకృష్ణదేవరాయలు పలికినా, వినుకొండ వల్లభరాయడు చెప్పినా, అవి అక్షర సత్యాలు.దేశ భాషల్లో 'అచ్చు'తో అంతమయ్యే అజంత భాష తెలుగు.తెలుగు మాట్లాడుతూ ఉంటే సంగీత మెదియో వింటున్నట్లు ఉండే అమృత భాష తెలుగు,అని ఎందరెందరో కీర్తించారు.మిగిలిన భాషలను గౌరవిస్తూనే,మన భాషను పూజించుకోవాలి.అన్ని భాషలు విలసిల్లాలి.అన్ని సంస్కృతులు విరాజిల్లాలి.సర్వమత సహనం వలె,సర్వ భాషల పట్ల ప్రియంగా ఉండమని యునెస్కో చెబుతోంది. ఈ సందర్భంగా, భాషల స్థానాన్ని విశ్లేషించుకుందాం.ప్రపంచంలోనే ఎక్కువమంది మాట్లాడే భాషల్లో నాల్గవ స్థానం హిందీకి,ఆరవ స్థానం బెంగాలీకి,10వ స్థానం లహందీకి (పశ్చిమ పంజాబీ)దక్కాయి.ఈ పదింటిలో మూడు భారతీయ భాషలు ఉండడం విశేషం.ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న భాషల్లో ఇంగ్లీష్ దే అగ్రపీఠం.మాతృభాషతో పాటు తప్పకుండా నేర్చుకోవాల్సిన భాష ఇంగ్లిష్.వీటికి తోడు అదనంగా నేర్చుకోవడం మంచిదని శాస్త్రవేత్తలు సూచిస్తున్న భాషల్లో చైనీస్,స్పానిష్,జర్మన్, ఫ్రెంచ్, అరబిక్, రష్యన్,పోర్చుగీస్, జపనీస్,హిందీ,ఇటాలియన్ కొరియా ప్రధానమైనవి.భారతదేశంలో ఎక్కువమంది మాట్లాడే భాషల్లో హిందీ మొదటి స్థానంలో ఉంది.సుమారు 50కోట్ల మంది ఈ భాషను మాట్లాడేభాషగా ఉపయోగిస్తున్నారు.రెండవ స్థానం బెంగాలీకి,మూడవ స్థానం మరాఠీకి, నాల్గవస్థానం తెలుగుకు ఉన్నాయి. కేవలం జనాభాను దృష్టిలో పెట్టుకొని ఈ క్రమంలో విభజించారు."జనని సంస్కృతంబు సకల భాషలకు " అంటారు.మన జ్ఞానం మొత్తం ఇందులోనే దాగి వుంది.మనం మాట్లాడే చాలా మాటలు సంస్కృతం నుంచి పుట్టినవే.ఇంతటి సంస్కృత భాషకు మనం దూరమై చాలా కాలమైంది.బ్రిటిష్ వాళ్ళు మన విద్యా విధానాన్ని పాడు చేసిన క్రమంలో,సంస్కృతం మనకు దూరమైపోయింది. సంస్కృతాన్ని అభ్యసించడం, పరిరక్షించుకోవడం అత్యంత కీలకం.దేశంలో ఎన్ని భాషలు ఏర్పడినా,సంస్కృతంలో అవలీలగా,అలవోకగా ఒదిగిన భాషల్లో తెలుగుదే అగ్రతాంబూలం.సంగీత,సాహిత్యాలకు జీవంపోసే రసపుష్టి తెలుగులో ఉన్నంతగా మిగిలిన భాషలకు లేదు.ఉర్దూ కూడా గొప్ప భాష.ఈ భాషలో రాజసం ఉంటుంది. మొన్న మొన్నటి వరకూ సంస్థానాలలో,రాజాస్థానాలలో సంగీత,సాహిత్యాలలో రాజ్యమేలిన భాష ఉర్దూ.ఇది భారతీయమైన భాష.ఇండో-ఆర్యన్ వర్గానికి చెందిన భాషగా దీనికి గుర్తింపు వుంది. ప్రపంచంలో ఎక్కువమంది మాట్లాడే భాషల్లో ఉర్దూ 11వ స్థానంలో ఉంది.భారతీయ భాషలకు దక్కుతున్న ఈ గౌరవాలను చూసి, ఆనందిస్తూనే,మన తల్లిభాష తెలుగు గురించి మరింత ఆలోచించాల్సిన సమయం వచ్చేసింది.అత్యంత ప్రాచీన భాషలలోను మనకు హోదా దక్కింది.దీన్ని సాధించుకోడానికి రాజకీయంగా పెద్ద ఉద్యమమే చేయాల్సి వచ్చింది.మనతోటి దక్షిణాది భాషల్లో కన్నడ లిపికి, మన లిపికి ఎంతో సారూప్యతలు ఉన్నాయి.నిన్న మొన్నటి వరకూ రెండూ కలిసే ఉన్నాయి.మన కంటే కాస్త ముందుగా తమిళం సొంత పదాలు సృష్టించుకొని, స్వాతంత్ర్యం పొందింది.మన జాను తెనుగు,అచ్చ తెనుగు వికసించినా,సంస్కృత భాషా సంపర్కం మన భాషకు వన్నెలద్దుతూనే ఉంది.విద్యా బోధనలో, ఉద్యోగ,ఉపాధిలో తెలుగును వెనక్కు నెట్టేస్తున్నారన్నది చేదు నిజం. అభివృద్ధి కోసం ఎన్ని భాషలు నేర్చుకున్నా,ఏ భాషలు ఎంత అవసరమైనా,తెలుగును విస్మరించకుండా ముందుకు వెళ్లడం చాలా ముఖ్యం.ఇంగ్లీష్ భాషలో బోధన అవసరమే అయినప్పటికీ, కనీసం 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకూ తెలుగులో బోధన ఉండడం ముఖ్యం.ఒక సబ్జెక్టుగా తెలుగును తప్పనిసరిగా ఉంచడం కంటే, ఇంగ్లీష్ లేదా తెలుగులో విద్యాభ్యాసం చేసే సదుపాయం ఉంచడం అత్యంత కీలకమని భాషా శాస్త్రవేత్తలు చెబుతున్న మాటలను గౌరవించడం ప్రభుత్వాల బాధ్యత. ఏ భాషలోనైనా చదువుకునే వెసులుబాటు కల్పించడమే వివేకం.మనో వికాసానికి,మేధో వైభవానికి తల్లిభాష తల్లిపాల వంటిది.అది అందరూ గుర్తించి తీరాలి.పట్టుదల,అవసరం,తెలివి, కృషి ఉంటే ఎన్ని భాషలనైనా,ఎప్పుడైనా నేర్చుకోవచ్చునని మన పూర్వులెందరో చేసి చూపించినవే.వివిధ స్థాయిల్లోని తెలుగు పాఠ్యాంశాలలో పద్యం దూరమవుతోంది. వ్యాకరణం, ఛందస్సు దూరమవుతున్నాయి. ఇది మంచి పరిణామం కాదు. ఆధునిక సాహిత్య ప్రక్రియలకు స్థానం కలిపిస్తూనే,సంప్రదాయమైన పద్యాన్ని సమున్నతంగా గౌరవించేలా పాఠ్యాంశాలు ఉండాలి. పద్యం మన తెలుగువాడి సొత్తు.వ్యాకరణం లేకపోతే,పునాదిలేని భవనంలా భాషలు దెబ్బతింటాయి. నిన్నటి వరకూ మైసూర్ లో ఉన్న తెలుగు కేంద్రం మన నెల్లూరుకు తరలి రావడం మంచి పరిణామమే. ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవడంలోనూ,కేంద్రం నుంచి తెలుగు భాషా వికాసాల కోసం నిధులను తెప్పించుకోవడంలోనూ రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలి.తెలుగు భాష,సాహిత్యం, సంస్కృతిపై అన్ని విశ్వవిద్యాలయాలలోనూ పరిశోధనలు పెరగాలి.తెలుగు చదువుకున్న వారికి ఉద్యోగ,ఉపాధిల్లో విశిష్ట స్థానం కలిపించాలి.ఈ బాధ్యత ప్రభుత్వాలదే.భాషలు జీవ నదుల వంటివి.అనేక అన్యభాషలను కలుపుకుంటూనే ప్రవహిస్తూ ఉంటాయి.కాకపోతే మురికినీరు చేరకుండా,చేరినా,చెడు జరుగకుండా చూసుకోవడం మన కర్తవ్యం.మాండలీకాలకు ఉండే సొగసు సోయగం వేరు.వాటినిగేలి చేయకుండా,ఆ పరిమళాలను ఆస్వాదిద్దాం.తల్లి తెలుగు భాషను నెత్తిపై పెట్టి పూజించుకుంటూ,ఆ వెలుగులో,ఆ వెలుతురులో రసమయంగా జీవిద్దాం.పిల్లలకు ఉగ్గుపాల దశ నుంచే తల్లిభాషపై మమకారం పెంచడం పెద్దల బాధ్యత.

# తొలి తెలుగు నాటక రచయిత
# వావిలాల వాసుదేవ శాస్త్రి

"నందకరాజ్యం" తెలుగులో వెలువడిన తొలి సాంఘిక నాటకం. నేటి సమాజపు తీరుతెన్నులను ఆనాడే ఆ నాటకంలో పొందుపరచారు రచయిత. షేక్స్పియర్ రాసిన "జూలియట్ సీజర్" ఆంగ్ల నాటకాన్ని తెలుగులోకి అనువదిం చబడిన తొలి నాట కంగా చెపుతారు. దీని అనువాదకులు ఉపాధ్యాయునిగా కొన సాగుతూ నాటక రచనలో రాణించిన వావిలాల వాసుదేవ శాస్త్రి. వాసుదేవ శాస్త్రి 1851 జూన్ 1న జన్మించారు. గుంటూ రు జిల్లా, తెనాలికి సమీపంలోని కారుమూరు వీరి జన్మస్థలం. తల్లి మహాలక్ష్మమ్మ, తండ్రి అప్పయ్య శాస్త్రి. వీరిది పండిత వంశం. వాసుదేవ శాస్త్రి విద్యాభ్యాసం కారుమూరులోనే మొద లైంది. మరో వ్యాపకం లేకుండా బడికి వెళుతూ చదువు కొనసా గించారు. పినతండ్రి, మేనమామలు కూడా సంస్కృతాంధ్ర భాషల్లో దిట్టలు. ఏ కొంచెం ఖాళీ దొరికినా వారిద్దరూ వెళ్లి తెలుగు, సంస్కృత భాషల ప్రత్యేకతలు, ప్రాధాన్యతలు తెలుసుకోవటం వాసుదేవ శాస్త్రికి బాల్యం నుంచి అలవడిన వ్యాపకం. వేద పఠనం కూడా వారి వద్దనే బాల్యంలోనే ప్రారం భించారు. మాతృభాషతో పాటు సంస్కృత భాషలో కూడా ప్రావీణ్యం సంపాదించుకున్నారు. ప్రాథమికోన్నత విద్య పూర్తయ్యే సరికి ఈ రెండు భాషల్లో దిట్టగా తయారయ్యారు. ఆ తర్వాత ఆంగ్ల భాష వైపు దృష్టి మరల్చారు. ఒక ఏడాది పాటు గుంటూరులో ఉండి, ఆంగ్ల భాషను కూడా నేర్చుకున్నారు. 1871లో మచిలీపట్నంలోని నోబుల్ కళాశాలలో 1873 నాటికి యఫ్.ఏ. (ఇప్పటి ఇంటర్మీడియట్) పూర్తి చేశారు. ఆ పరీక్షలో రాష్ట్రంలో ప్రథముడిగా ఉత్తీర్ణులయ్యారు వాసుదేవ శాస్త్రి. కుటుంబీకుల సూచనల మేరకు ఉద్యోగంలో చేరారు. యఫ్.ఏ.లో రాష్ట్ర ప్రథమ స్థానం పొందటం వల్ల ఎక్కువ శ్రమించకుండానే 1874లో రాజమహేంద్రవరంలోని కళాశాలలో అధ్యాపకునిగా నియమితులయ్యారు. అధ్యాపకుని గా కొనసాగుతూనే ప్రయివేటుగా బి.ఏ. పరీక్షలు రాసి 1877లో బి.ఏ. పట్టా అందుకున్నారు. వారి బంధువర్గంలో బి.ఏ. పట్టా అందుకుంది వాసుదేవ శాస్త్రి కావటం వల్ల ఆయన్ని బి.ఏ. శాస్త్రి అని పిలవటం మొదలైంది.శాస్త్రికి బాల్యం నుంచి గ్రంథ పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ కావటం వల్ల చదువుకొనే రోజుల నుంచే ఉద్యోగంలో కొనసాగే సమయంలో కూడా గ్రంథాలు చదవటం కొనసాగించారు. సంస్కృతాంధ్ర సాహిత్య ప్రక్రియల్ని క్షుణ్ణంగా



పరిశీలించారు. వ్యాకరణ విషయాలను ఔపోసన పట్టారు. ఇలాంటివన్నీ కరతలామలకముగా చేసుకొని తెలుగు, సంస్కృత, ఆంగ్ల భాషల్లో మంచి గుర్తింపు పొందారు. మేధావి మెదడుకు అందని విషయం ఉండదన్న సామెత ప్రకా రం వాసుదేవ శాస్త్రి గణితంలో కూడా గుర్తింపు పొంది విద్యార్థులకు భాషా పాఠ్యాలు మాత్రమే కాకుండా లెక్కలు కూడా బోధించే స్థాయికి ఎదిగారు. విద్యారంగంలో వీరి ప్రతిభాపాటవాలు పలువురి ప్రశంసలందుకున్నాయి. విద్యార్థి దశలో కలం పట్టి రచనా వ్యాసంగం కొనసాగించినా గుర్తింపు రాలేదు. అధ్యాపకునిగా కొనసాగుతున్న కాలంలో మళ్ళీ కలం కది లించారు. అప్పటికి మంచి జనాదరణ పొందుతున్న నాటక రంగంపై దృష్టి సారించి నాటక రచనకు పూనుకున్నారు. వీరు రచించిన తొలి నాటకం పేరు 'నందక రాజ్యం'. ఇది 1880లో విడుదలైంది. తెలుగులో అనువాదానికి, అనుకరణకు సంబం ధం లేని తొలి తెలుగు నాటకం ఇదేనని ప్రముఖులు చెబుతారు. తేటగీతి పద్యాలతో రాయబడింది. ఆనాటికైనా ఏనాటికైనా పద్యములు జీవం. అవి లేకుండా నాటకం జరిగేది కాదు. ఈనాటి సమాజపు స్థితిగతులను వాసుదేవ శాస్త్రి తన రచనలో పొందుపరచటం విశేషంగా చెప్పవచ్చు. ఉద్యోగుల అవినీతి, అధికారుల దౌర్జన్య విధానాలు, నియోగ, వైదికుల అంతః కలహాలు లాంటి సమాజపు స్థితిగతులను ఆనాడే నందక రాజ్యంలో ఉదహరించారు. విశేషకుల నుంచి ప్రశంసలు కూడా అందుకున్నారు. నందకరాజ్యం కన్నా ముందే కొన్ని రచనలు చేసినా అవి గుర్తింపుకు రాలేదు. 1875 నాటికి ఇతర రాష్ట్రాల నుంచి నాటక సమాజాలు ఆంధ్ర ప్రాంతానికి వచ్చి ప్రదర్శనలు ఇవ్వటం మొదలవ్వటంతో తెలుగులో కూడా నాటకాలు అవసరమనే భావన వాసుదేవ శాస్త్రికి కలిగి సాంఘిక నాటక ప్రక్రియను విరమించుకున్నారు. కాళిదాసు మహాకవి రచించిన 'రఘువంశం'లోని మొదటి ఆరు సర్గలను 1877లోనే శాస్త్రి ఆంధ్రీకరించినా 1991 నాటికి (వారు మరణించిన శతాబ్దం తర్వాత) ప్రచురణకు నోచుకుంది. ఎ. కూపర్ రాసిన ఆంగ్ల కావ్యాన్ని 1879లోనే 'మాతృస్వరూప స్మృతి'గా అనువాదం చేశారు. 1874లో శంకర భగవత్పాదుల 'భజ గోవింద' శ్లోకాలను ఆంధ్రీకరించారు. ఇవి వెలుగు చూడక ముందే 1880లో రాసిన నందకరాజ్యం ప్రజల ముందుకొచ్చింది. ఆ తర్వాత షేక్స్పియర్ 'జూలియట్ సీజర్' ఆంగ్ల నాటకాన్ని తెలుగులోనికి అనువదించి తెలుగు నటులకు అందించి, తెలు గు ప్రేక్షకులను రంజింపజేశారు.వాసుదేవ శాస్త్రి కలం కదలిక అధికమయ్యాక 'ఆరోగ్య స్వరూపం', 'గరుడా చలము', 'మృచ్ఛ కటికం', ఉత్తర రామ చరిత్ర', 'ముముక్షు తారకము' లాంటివి అందించారు. అటు అధ్యాపకునిగా, ఇటు రచయితగా గుర్తింపు పొందిన వాసుదేవ శాస్త్రిని కాలం కాటేసింది. అధ్యాపక వృత్తిలో కొనసాగుతున్న కాలంలోనే పక్షవాతానికి గురై 1897 జూన్ 13న స్వర్గస్థులయ్యారు. అప్పటికి వారి వయసు 46 ఏళ్ళు మాత్రమే. మరణం తర్వాత కొందరికి గుర్తింపు వస్తుందంటారు. అందుకు వాసుదేవ శాస్త్రి చక్కటి ఉదాహరణ. వారు 1877లో రచించిన 'రఘువంశం' భాగాలు వారి మరణానంతరం 1991 లో ముద్రణ జరగుగా వెంటనే కళాశాల విద్యార్థులకు పాఠ్య గ్రంథంగా నిర్ణయించబడింది.

దాసరి ఆళ్వారస్వామి

# క్రాంతి కోసమే కలం పట్టిన మహా కవి ఆరుద్ర

పాత్రోచిత భాషా ప్రయోగం... అంత్యప్రాసలకు పెట్టింది పేరు ఆరుద్రకవిత కోసమే ఆయన పుట్టాడు...క్రాంతి కోసమే ఆయన కలం పట్టాడు. సంతకం అక్కర్లేని కవి ఆయన...మాటలు వండడంలో ఆయన గడసరి... పాటలు పేనడంలో ఆయన పొడగరి...ఆయనే ఆరుద్ర....సంగీత దర్శకులిచ్చిన బాణీలకు సరళంగా పాటలు రాయగలిగిన కవుల్లో ఆయన మొదటి వరుసలో ఉంటారు. సమగ్ర ఆంధ్ర సాహిత్యాన్ని మనకందించిన సరస్వతి పుత్రుడాయన..ఆరుద్ర అక్షరశరీరుడు.. పరిశోధనా పరమేశ్వరుడు.. ఆయన సినీ కవే కాదు.. అనేక కథలు.. నాటికలు ఆయన కలం నుంచి జాలు వారాయి.. అభ్యుదయ కవిగాపరిశోధకునిగా ప్రయోగశీలిగా తెలుగునాట సుప్రసిద్ధుడైన మహాకవి ఆయన. పాత్రోచిత భాషా ప్రయోగం ఆయనకొక్కరికే సొంతం.. తెలుగు భాష పట్ల ఆయన మమకారం అనంతం.. సమగ్ర ఆంధ్ర సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ఎంతగానో కృషి చేసిన ఆయన సినిమా పాటలు రాసి వేలకు వేలు సంపాదించుకోవచ్చు కానీ తన పరిశోధన కోసం వాటన్నింటిని కాదనుకున్నారు.. సంవత్సరాల తరబడి పాటుబడి తన జీవితేచ్ఛను నేరవేర్చుకున్నారు గొప్ప కవి ఆరుద్ర. 'ఆరుద్ర'గా కలం పేరుతో ప్రసిద్ధుడైన ఆయన అసలు పేరు భాగవతుల సదాశివ శంకరశాస్త్రి. ఆధునిక ఆంధ్ర సాహిత్య చరిత్రలో ఒక సముచిత స్థానాన్నిసంపాదించుకున్న ఆయన 1925వ సంవత్సరం ఆగస్టు 31న విశాఖపట్నంలో జన్మించారు. అక్కడే ప్రాథమిక, మాధ్యమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నారు. పదమూడో ఏట చిత్రగుప్త పత్రికలో తొలి కవిత వచ్చింది. అది మొదలు అప్పట్నుంచి ఆరుద్ర గేయాలు కవితలు ..పద్యాలు పత్రికల్లో రావడం ఆరంభించాయి.. అది యుద్ధకాలం విశాఖపట్నంపై బాంబులు పడనున్నాయనే పుకారుతో అందరూ వూరొదిలిపెట్టి తలోదారి చూసుకున్నారు.. ఆరుద్రేమో విజయ నగరం వచ్చి డిగ్రీలో చేరారు.. పట్టభద్రుడు కాకుండానే చదువు కు ఎగనామం పెట్టేసి రాయల్ ఇండియన్ విమాన దళంలో చేరారు..యుద్ధంలో వుంటూ సొంత పేరుతో సాహితీసేద్యం చేయడం కుదరదు కాబట్టే.. తన జన్మనక్షత్రం పేరుతో రాశారు. ఆ తర్వాత, మద్రాస్‌కు మకాం మార్చి,'ఆనందవాణి' అనే పత్రికకు రెండేళ్ళు సంపాదకునిగా పనిచేసారు. అనంతరం ఆయనకు మద్రాస్‌పై మోజు తగ్గి సొంతూరు విశాఖకు వచ్చిన తరువాత అక్కడ హార్బర్‌లో క్లర్క్‌గా చేరారు.. ఆ పనిలో వుంటూనే త్వమేవా హం రాశారు.. కొన్నాళ్లకు ఆ ఉద్యోగం కూడా ఊడింది.. మళ్లీ మద్రాస్ బండెక్కారు.. నిరుద్యోగిగా కొంత కాలం గడిపారు కడుపు నింపుకోవడం కోసం ఢంకా అనే పత్రికలో ప్రూఫ్ రీడర్‌గా చేరారు.. రోజంతా ప్రూఫులు దిద్దితే ఢంకా చారిగారు టిఫిను..భోజనం



పెట్టి.. ఓ సిగరెట్ ప్యాకెట్ కొనిచ్చి ఓ రూపాయి ఇచ్చేవారు. ఆ రూపాయితో ఆరుద్ర మూడు ఇంగ్లీషు సినిమాలు చూసేవారు. అలా సినిమాపై పరిజ్ఞానం పెంచుకున్నారు. ఇలా కొంతకాలం గడించింది న్యాపతి నారాయణమూర్తి ఓ దినపత్రిక పెడుతున్నారని తెలిసి ఆయన్ను కలిసారు ఆరుద్ర.. పేపర్‌రావడానికి ఇంకా టైముంది కానీ.. అప్పటి వరకు ఖాళీగా వుండటం ఎందుకని రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీలో కథా విభాగంలో చేర్పించారు న్యాపతి.. అలా సినిమాల్లో చేరారు ఆరుద్ర. ఆయన ప్రతిభాపాటవాలను గమనించిన సిఎస్ఆర్ ఛాయాగ్రాహకుడు కమల్‌ఘోష్ ఆరుద్రను పక్షిరాజా వారికి పరిచయం చేశారు వాళ్ళు తీసిన బీదలపాట్లు సినిమాలో ఓ చిలుకా రాజా అన్న పాట రాశారు.. అదే ఆరుద్ర తొలి సినిమా పాట.. ఆ తర్వాత కమల్‌ఘోష్ దర్శకత్వం వహించిన పరోపకారం సినిమాకు పాట లతో పాటు మాటలు కూడా రాశారు.. అయినా ఆరుద్ర పేరు అంతగా వ్యాప్తి చెందలేదు ఆ సమయంలో ఆరుద్రకు రాజ్‌కపూర్ ప్రేమలేఖలు సినిమాలో అవకాశం వచ్చింది.. ఆ సినిమాను రాజ్‌కపూర్ ఏకకాలంలో మూడు భాషల్లో ప్లాన్ చేశారు.. తెలుగు వెర్షన్ రచయిత కోసం మద్రాస్ వచ్చారు.. అప్పుడు భరణీ రామకృష్ణ, ప్రతిభాశాస్త్రి ఆయనకు ఆరుద్రను పరిచయం చేశారు.. బొంబాయికెళ్లాక రాజ్‌కపూర్ వెంటనే వచ్చేయమని ఆరుద్రకు కబురు పంపారు.. కబురుతో పాటు రైలు టికెట్లు కూడా పంపించారు.. తనను విమానంలో తీసుకెళితేనే వస్తానని ఆరుద్ర పట్టుబట్టారు.. ఈ పెంకితనం రాజ్‌కపూర్‌కు బాగా నచ్చింది ఇలాంటి పొగరు లేకపోతే సత్తా వున్న కవి ఎలా అవుతాడనుకుంటూ వెంటనే ప్లేన్ టికెట్లు పంపించారు.. ప్రేమలేఖలు హిందీలో అంతగా ఆడలేదు కానీ తెలుగులో మాత్రం బ్రహ్మాండమైన విజయం సాధించింది. కారణం ఆరుద్ర పాటలే.. పందిట్లో పెళ్లవుతున్నది పాడు జీవితమూ యవ్వనం వంటి పాటలు మారుమోగాయి..అది మొదలు ఆరుద్ర పాటల ప్రవాహం ఉధృతమైంది సినీ రంగంలో ఆరుద్ర స్థిరపడిపోయారు.పాటల్లో తనదైన ముద్రను వేసుకున్నారు 1954 లో ప్రఖ్యాత రచయిత్రి అయిన కె.రామలక్ష్మిని వివాహం చేసుకున్నారు. ఎన్నో సాహిత్య ప్రక్రియలను చక్కగా నిర్వహించిన ఆయన 'చదరంగం' మీద చక్కని పుస్తకం రాసారు. ఆయన రాసిన 'త్వమేవాహం' 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం రచనలు బహుళ ప్రాచుర్యం పొందాయి. 'సినీవాలి' అనే గ్రంథం కూడా విశిష్ట ప్రచారం సంపాదించుకుంది. సమకాలీన జీవనం ఇతివృత్తంగా తీసుకొని, అతి సులభమైన భాషలో ఆయన రాసిన 'కూనలమ్మ పదాలు విపరీతంగా ప్రాచుర్యం పొందాయి. రామాయణం గురించి పరిశోధనాత్మకంగా చదివి 'రామునికి సీత ఏమవుతుంది?' అనే సంచలన గ్రంథాన్ని రచించారు. తమిళ భాషలోని 'తిరుక్కురళ్' ను తెలుగులోనికి తర్జుమా చేసారు. 'అభ్యుదయ రచయితల సంఘం' లో ముఖ్యమ్మైన పాత్రను పోషించారు.ఒక ఇసుక గడియారం, మరొక నీటి గడియారంను కవితా వస్తువులుగా తీసుకొని 'కాలాన్ని' అద్భుతంగా నిర్వచించారు. గంటల ముల్లు, ధనస్వామ్యానికి ప్రతీక, నిముషాల ముల్లు మధ్య తరగతి వారి మానసిక స్థితికి ప్రతీక, ఇకపోతే సెకండ్ల ముల్లు కష్టజీవులకు ప్రతీకగా తీసుకొని ఆయన రచించిన తీరు నేటికీ పాఠకులను మంత్ర ముగ్ధుల్ని చేస్తుంది. గురజాడ అడుగుజాడల్లో నడవాలని యత్నించిన ఆరుద్రను ప్రభావితం చేసిన వారిలో అబ్బూరి, తాపీ, మల్లాది ముఖ్యులు. ప్రభావాల మాట ఎలా ఉన్నా ఇరవయ్యో శతాబ్ది ఉత్తరార్ధంలో ఆయన తెలుగు కవితకు కొత్త పలుకుబడిని సవరించారు. ఆ కారణంగానే 'సంతకం అక్కర్లేని కవి ఆరుద్ర - అంత్యానుప్రాసలే అతని ముద్ర' అని బాపు వ్యాఖ్యానించారట. ఆయన రాసిన పాటలన్నీ విశిష్ట ప్రజాదరణ పొందినవే. ఆయన సహృదయుడు. రస హృదయుడు. సరస హృదయుడు. సంప్రదాయ పరిజ్ఞానం. పాత్రోచిత భాషా ప్రయోగం. అంత్యప్రాసలు ఆయన ప్రత్యేకతలు. సామ్యవాదాన్ని పాటల్లో ఎలా వండారో భక్తి భావాన్ని కూడా అంతే బాగా పండించారు. హాస్యాన్ని ఎలా దట్టించారో వ్యంగ్యాన్ని కూడా అంతే బాగా పుట్టించారు. ఒకటని కాదు. అన్ని రకాల పాటలను ఆయన రాశారు. తెలుగు సినిమా పాటల్లో ఆయనది అనితర ముద్ర. అలాంటి మహనీయుడు, హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో మూత్రపిండాల వ్యాధితో 1998 జూన్ 4న కన్ను మూశారు. ఆరుద్ర చిరంజీవి.. ఆంధ్ర సాహిత్యానికి చేసిన సేవే ఆయన్ను చిరంజీవిని చేసింది ఆయన సదా స్మరణీయుడు..తనను 'ఆరో రుద్రుడు' అని శ్రీశ్రీ చేత అనిపించుకొన్న ధన్యజీవి.

దాసరి దుర్గా ప్రసాద్

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే బాల్యానికి స్వేచ్ఛ

ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లల వద్ద బలవంతంగా పని చేయించుకోవడం, బలవంతపు పెళ్ళిళ్ళు, ఇళ్ళల్లో వెట్టి చాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపు వృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయ పెట్టీ, హింసించి, మోసగించి, బెదిరించి, వివిధ రకాలుగా శ్రమ దోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన.ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడిపడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమా నులు చెప్పిందే చట్టంగా,వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాలలోపు పిల్లలందరికీ - ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయా లని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం. బాల హక్కుల సంబంధిత కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నా రు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మికుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలుచేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేం దుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరా లను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవ త్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాలకార్మికులు వివిధ పనుల్లో కొనసాగు




తూనే ఉన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి, నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవగాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. 1959 నవంబర్ 20న బాలల హక్కుల ప్రకటనను ఐరాస సర్వసభ్య సభ రూపొందించిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రపంచ మంతటా జరుపుకోవాలని నిర్ణయించారు. 1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐరాస ఆమోదించింది. ఈ బిల్లును ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలు పెట్టాయి కూడా.బాలల హక్కుల సంబంధిత కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశం లోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలుచేపడుతున్నాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల

# ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

**నూజివీడు :** ఏలూరు జిల్లా ఏలూరు సి . అర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లో జూన్ 4 వ తేదీ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏలూరు పట్టణం లో పలు ఏర్పాట్లను గురించి ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి .మేరీ ప్రశాంతి ఐపిఎస్ ఈ క్రింది విధంగా తెలిపారు. జూన్ 4 వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా, కౌంటింగ్ కేంద్రం వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించుటకు గాను ఏలూరులో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ఈ రోజు నుండి అనగా 03-06-2024 తేదీ రాత్రి 10.00 గంటల నుంచి జరుగునని ఏలూరు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ రోజు అనగా 03.06.2024 రాత్రి 10.00 గంటల నుంచి ది 04-06-2024 తేదీ కౌంటింగ్ పూర్తి పూర్తి అయ్యే అంత వరకు ఏలూరు మినీ బైపాస్ రోడ్డు లో భారీ మరియు మధ్యతరహ రవాణా వాహనముల రాకపోకలు పై నిషేధం విధించినారు అత్యవసర వాహనాలు మరియు సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ కి కౌంటింగ్ నిమిత్తం వెళ్ళు వాహనాలను ఏ మార్గం ద్వారా అయినా అనుమతించబడును. అదేవిధంగా కౌంటింగ్ సెంటర్ వద్ద, పరిసర ప్రాంతాలలో అణువణువు సీసీ కెమెరాల నిఘాలో ఉన్నదని చుట్టుపక్క ప్రదేశాలలో పోలీసు డ్రోన్ల తో నిఘా ఏర్పాటు చేసి ఉన్నాము. కౌంటింగ్ కు వచ్చు ఏజెంట్లు అందరూ తప్పనిసరిగా వారికి ఇచ్చిన ఐడీ కార్డులను తీసుకురావాలి.కౌంటింగ్ కి వచ్చు వాహనాలు నిర్ణీత/పోలీసు వారు సూచించిన ప్రదేశంలో పార్క్ చేసి రావలెను. కౌంటింగ్ కు వచ్చు ఏజెంట్లు ఎవరి వాహనాలు వారే డ్రైవ్ చేసుకొని రావలెను, డ్రైవర్ ను లోనికి పంపరు అని,కౌంటింగ్ కేంద్రం లోకి ఏజెంట్లకు సెల్ ఫోన్స్ గాని ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ను అనుమతించబడవు. కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ సంఖ్యలో రాష్ట్ర పోలీసులు, రాష్ట్ర ప్రత్యేక పోలీసు బలగాలు,కేంద్ర సాయుధ బలగాలు తో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినది అని, కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లు,అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేస్తున్నాము ఎవరైనా అసాంఘిక కార్యక్రమముకు పాల్పడితే అట్టివారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాముఅని, ఏలూరు టౌన్ లోకి కౌంటింగ్ రోజున బయట ప్రాంత వ్యక్తులు ఎవరుకి అనుమతి లేదు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఎక్కడ కూడా ముగ్గురు కంటే ఎక్కువ మంది గుమికూడరాదు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు బయటకు రాకుండా తమ ఇళ్లలోనే ఉండి ఫలితాలను టీవీలో చూడవలెను.రాజకీయ పార్టీల మధ్య గొడవలను , విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన సామాజిక మాధ్యమాల ద్వారా అటువంటి వాటిని ప్రచారం చేసినటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును అని,

కౌంటింగ్ తర్వాత ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు, బాణాసంచాలు కాల్చుటకు, సభలు నిర్వహించుటకు, డిజె లు పెట్టి ఊరేగింపులు చేయుటకు పర్మిషన్ లేదు అని, అలా చేసిన ఎడల అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడును అని,కౌంటింగ్ ప్రశాంతంగా జరుగుటకు జిల్లాలో శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండుటకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసు వారి యొక్క ముందస్తు సూచనలు పాటించవలనని కోరడమైనది అని ఏలూరు ఎస్పీ శ్రీమతి మేరీ ప్రశాంతి ఐపీఎస్ తెలిపారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం, జూన్ 03 (ఆంధ్రపత్రిక) :** జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం కృష్ణా యూనివర్సిటీలోని ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మంగళవారం ఓట్ల లెక్కింపు జరుగనున్న నేపథ్యంలో విభాగాల వారీగా ఆయన ఏర్పాట్లను పరిశీలించారు.పరిశీలనలో ముందుగా ఆయన ఆయా నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లలోకి ప్రవేశించే సిబ్బంది, పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల మొబైల్ ఫోన్లను భద్రపరిచేందుకు కృష్ణా యూనివర్సిటీ ప్రాంగణం వద్ద నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ల భద్రపరచు కౌంటర్ ను పరిశీలించి ఎలాంటి గందరగోళం లేకుండా తగు రీతిలో కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. యూనివర్సిటీ ప్రాంగణం నుండి నియోజకవర్గాల వారీగా కౌంటింగ్ హాళ్ళకు చేరుకునేందుకు అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బందికి అర్థమయ్యే రీతిలో పెద్ద అక్షరాలతో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. యూనివర్సిటీ పరిపాలన భవనం వద్ద ఏర్పాటు చేసిన పెయిడ్ క్యాంటీన్ ప్రదేశమును మార్చాలని, దాన్ని నిర్మాణంలో ఉన్న ఫార్మసీ భవనం దగ్గరకు మార్చాలని సూచించారు.ఓట్ల లెక్కింపు రోజున ఎలాంటి గందరగోళం లేకుండా రౌండ్ ల వారీగా మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గంతో పాటు ఏడు నియోజకవర్గాల ఎన్నికల ఫలితాలను మీడియా వారికి చేరవేయడం, అదేవిధంగా ఫలితాలను ప్రకటించడంలో కమ్యూనికేషన్ సెంటర్ విభాగం అధికారులు జాగ్రత్త వహించాలన్నారు.తదుపరి ఆయన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అకాడమిక్ భవనంలోని పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం కౌంటింగ్ హాళ్లలోని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ క్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్, కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలకులు జాన్ కింగ్స్ లే ఐఏఎస్ కు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు.అనంతరం ఆయన కౌంటింగ్ సిబ్బందికి ఓట్ల లెక్కింపు కు ముందు రోజు రాత్రి రుద్రవరం గురుకుల పాఠశాల, మచిలీపట్నంలోని సాంఘిక సంక్షేమ శాఖ వారి ప్రభుత్వ కళాశాల బాలికల వసతి గృహం నెం.2లో ఏర్పాటు చేస్తున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా ఎన్నికల అధికారి వెంట జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డిఆర్ఓ



కె చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ ఎస్వీడీ ప్రసాద్, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాగిత కృష్ణ ప్రసాద్ గెలుపుకై

# గణపతి హోమం..



**బంటుమిల్లి 03జూన్ 2024 (ఆంధ్రపత్రిక) :** పెడన నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ నాగేశ్వరరావు పేట, అర్తమూరు గ్రామపంచాయతీలో పూజా కార్యక్రమం నిర్వహించి గణపతి హోమం కార్యక్రమలో పాల్గొనడం జరిగింది.ఈ నియోజకవర్గంలోని ప్రజలు సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో తల తూగాలని ,అలాగే రేపు జరిగే ఎన్నికల సంగ్రామంలో నారా చంద్రబాబునాయుడు ఎన్డీఏ భాగస్వామిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయాలని ,,అలాగే పెడన నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి అయిన నేను పెడన నియోజకవర్గంలో మంచి మెజార్టీతో గెలుపొందాలని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది... ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## అభయాంజనేయ స్వామి వారి హుండీ లెక్కింపు



**ఆగిరిపల్లి, జూన్ 3 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈరోజు స్వామివారి హుండీ లెక్కించారు. ఈ కార్యక్రమంలో అర్చక సేవ బృందం , గ్రామ పెద్దలు, దేవస్థాన ఈవో కూచిపూడి శ్రీనివాసు, దేవస్థాన చైర్మన్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షణాధికారిగా ఆగిరిపల్లి శ్రీ వ్యాఘ్ర లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి సురేష్ బాబు పర్యవేక్షణలో జరిగింది అని, హుండీ సొమ్ము 71 రోజుల గాను 15 76 760 రూపాయలు వచ్చినవని ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు

# అభ్యున్నతి వాది ఆముదాల తిరుపతయ్య

**నూజివీడు జూన్ 3 (ఆంధ్రపత్రిక) :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసి "చదువు చదివించు" అనే నినాదంతో గ్రామీణ ప్రాంత బీద వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన ఆదర్శ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆముదాల తిరుపతయ్య అని సిపిఐ ఎం ఎల్ (లిబరేషన్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. హరినాథ్ అన్నారు.ఆముదాల తిరుపతయ్య తృతీయ వర్ధంతి సభ ఆముదాల కాంతారావు అధ్యక్షతన ఏలూరు జిల్లా ముసునూరు మండలం రమణక్కపేట గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బలహీన వర్గాల ప్రతినిధిగా అందరికీ ఆదర్శ కమ్యూనిస్టుగా కడ వరకు పోరాట జీవితం కొనసాగించారు అన్నారు. సిపిఐ నూజివీడు ఏరియా కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అందరికీ ఆదర్శ నాయకులు అని ఈ ప్రాంతంలో జరిగిన కమ్యూనిస్టు ఉద్యమాలలో వీరి పాత్ర ఎంతో ముఖ్యమైనది అని అన్నారు.ఏ .ఐ. సి . సి.టి . యు జిల్లా కార్యదర్శి వేముల బక్కయ్య, రైతు సంఘం నాయకులు కూచిపూడి నాగేశ్వరరావు, హైస్కూల్ విశ్రాంతి ఉపాధ్యాయులు శ్రీ ములుగు రామ్మోహన్, ఎం. ఇ. ఎఫ్ నాయకులు గోపాలకృష్ణ, యువరాజు తదితరులు పాల్గొన్నారు. రమణక్కపేట గ్రామంలో గ్రంథాలయ శాశ్వత భవనం ఉన్నందున జిల్లా గ్రంథాలయ శాఖ వారి ఆధ్వర్యంలో గ్రామ శాఖ గ్రంథాలయం నూతనంగా ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత విద్యార్థి, యువత అభ్యున్నతికి తోడ్పడుతుందని ఈ సభాముఖంగా డిమాండ్ చేశారు.

## ముసునూరు రోడ్డుతో

# ముప్పుతిప్పలు



**నూజివీడు జూన్ 03 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు - ముసునూరు రోడ్డు అంటేనే ప్రయాణికులు హడలెత్తి పోతున్నారు.నూజివీడు నుండి వేల్పుచర్ల వరకు రోడ్డు విస్తరణ పనుల 47 కోట్ల ప్యాకేజి పనులు గత నాలుగేళ్లుగా సాగుతునే ఉన్నాయి. ప్యాకేజీ పనుల్లో ప్యాకేజీ పనులలో భాగంగా పది కిలోమీటర్ల ముసునూరు రోడ్డు కూడా ఉండటంతో కనీసం ప్యాచ్ వర్కు లకు సైతం ఈ రోడ్డు నోచుకోవడం లేదు.



సింహాద్రిపురం, పోతురెడ్డిపల్లి పరిధిలో ఈ రోడ్డు మరింత అద్వానంగా మారింది. సింహాద్రిపురం సెంటర్లోనే రోడ్డు ఎక్కడి కక్కడే లేచిపోయి గుంటలు పడి వర్షం నీరు, డ్రైనేజీ నీరు చెరువులా పట్టి దర్శనమిస్తుంది. రోడ్డుపై చెరువులా పట్టివున్న నీటిలో ఇటీవల పోతమట్టి పోయడంతో ఆ ప్రాంతం మరింత దుర్భరంగా మారి వాహనాలు ఆ బురద మట్టిలో కూరుకు పోతున్నాయి. మట్టిలో కూరుకు పోయిన వాహనాలను జేసిబీ లు, ట్రాక్టర్లతో తీసే క్రమంలో రోడ్డుపై ఎక్కడి కక్కడ తవ్వేసి ఆలా వదిలేయడంతో రోడ్డు మరింత అద్వానంగా మారి ప్రయాణికులు నరక యతనని అనుభవిస్తున్నారు. అద్వానంగా రోడ్డు ఈ విధంగా దర్శన మిస్తున్నప్పటికి అటు అధికారులు గాని అధికార పార్టీ ప్రతినిధులు గాని పట్టించుకోక పోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చెయ్యని పనులకు నష్టం వచ్చిందని రోడ్డు పక్కన ఉండే పచ్చని భారీ వృక్షాలను సైతం తేగ నరికి అమ్ముకొని సబ్ కాంట్రాక్టర్ లక్షలు కూడబెట్టుకున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సబ్ కాంట్రాక్టర్ అధికార పార్టీ నాయకుడు కావడంతో పనులు నాలుగేళ్లుగా నిలిపివేసినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదనే ప్రచారం జరుగుతుంది. సబ్ కాంట్రాక్టర్ సాచివేత, ఆర్ అండ్ బి అధికారుల మొద్దు నిద్ర కారణంగా ఏళ్ల తరబడి నిలిచిపోయిన విస్తరణ పనులతో ప్యాచ్ వర్క్ లకు సైతం నోచుకోక ముసునూరు రోడ్డు గుండా పయనించే ప్రజలు అస్తవ్యస్త రోడ్డుతో నానా అవస్థలు పడుతున్నారు.

# రైతాంగ సమస్యలపై రైతు సంఘం నాయకులు సమావేశం



**బంటుమిల్లి 03 జూన్ (ఆంధ్రపత్రిక) ;** బంటుమిల్లి మండల రైతు సంఘం సోమవారం నాడు బంటుమిల్లి మండల రైతు సంఘ సమావేశం మలిశెట్టి ప్రసాద్ అధ్యక్షతన, కామ్రేడ్ గుండా బత్తుల ఆంజనేయులు భవనంలో జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు రైతాంగ సమస్యలపై, రైతు సంఘం తక్షణ కర్తవ్యాలు గురించి మాట్లాడటం జరిగింది.**ఈ సమావేశంలో ఈ క్రింది సమస్యలపై తీర్మానం చేయడం జరిగింది.**
1. మీచౌంగ్ తుఫాన్ ఇన్పుట్ సబ్సిడీ రాని రైతులకు వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వం ఆర్.బి.కె ల ద్వారా నాణ్యమైన వరి విత్తనాలు 50 శాతం సబ్సిడీపై రైతులకు, కౌలు రైతులకు ఇవ్వాలని ఆర్ .బి. కె ల ద్వారా కాంప్లెక్స్ ఎరువులు తోపాటు యూరియా, పొటాషియం నాణ్యమైన ఎరువులు కూడా రైతులకు, కౌలు రైతులకు అందించాలని గత కొన్ని సంవత్సరాల నుండి డ్రైనేజీ తీవ్రసమస్యగ ఇబ్బందికరంగా ఉన్నది, కాబట్టి ఈ సంవత్సరం ప్రభుత్వం , అధికారులువెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తీర్మానాలు చేసినారు ఈ సమావేశంలో బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, కృత్తివెన్ను మండలం రైతు సంఘం అధ్యక్షుడు పట్టపు ఏసుబాబు, దూసనపూడి పరంధామయ్య, దూసనపూడి రామారావు, జెన్యావుల కన్నారావు ,గౌరిశెట్టి నారాయణరావు , గొట్టిపాటి గంగాధర్, గౌరిశెట్టి శ్యాం బాబు, గౌరిశెట్టి లక్ష్మీనారాయణ, సుంకర పాములు ,గౌరిశెట్టి వెంకటనారాయణ,వంగల రాజా తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో విద్యార్థులకు నీతికథల బోధన



**మైలవరం, జూన్ 3: (ఆంధ్రపత్రిక):** మైలవరం శాఖ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు "మర్యాద రామన్న" నీతి కథలు చదివించి చెప్పించారు. అనంతరం మండలంలోని పొందుగల జడ్పీ హై స్కూల్ గణిత శాస్త్రం ఉపాధ్యాయులు పి. ప్రసాద్ విశ్వం వల్ల మానవ ప్రయోజనాలు గురించి ( జనరల్ నాలెడ్జ్) వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు మరియు పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ




**తిరువూరు జూన్ 3 (ఆంధ్రపత్రిక) :** ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా, వాకర్స్ క్లబ్ తిరువూరు ఆధ్వర్యంలో తిరువూరు నుండి లక్ష్మీపురం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించి, లక్ష్మీపురం గ్రామస్తులకు సైకిల్ రోజూ తొక్కడం వలన కలిగే ప్రయోజనాల గురించి క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్.తాళ్లూరి రామ కోటేశ్వర రావు వివరించారు. బొల్లినేని రఘురాం అల్పాహారం అందించా రు. ఈ కార్యక్రమంలో, గుళ్లపల్లి వెంకటరత్నం ( చినబాబు)కిలారు శివరామ కృష్ణ (సిటి కేబుల్), ముత్యాల కిషోర్ (వాహిని ఇంజనీరింగ్ కాలేజ్), నూతక్కి రాఘవరావు, దారా రామారావు, శ్రీనివాస్ (వాణీ స్టూడియో)వాకర్ సభ్యులు, గ్రామ ప్రముఖులు మాయిరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిని ప్రెసిడెంట్ తాళ్లూరి రామకోటేశ్వర రావు అభినందించారు.

# ద్వారకా తిరుమల ఆలయాన్ని సందర్శించిన కేశినేని శివనాథ్ (చిన్ని)

## కుటుంబ సమేతం స్వామివారి దర్శనం




**ఎ.కొండూరు జూన్ 3 (ఆంధ్రపత్రిక) :** టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ఏలూరు నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల ఆలయాన్ని కుటుంబ సమేతంగా సోమవారం సందర్శించారు. కేశినేని శివనాథ్ తో పాటు ఆయన సతీమణి జానకి లక్ష్మీ, కుమారుడు వెంకట్ వేంకటేశ్వరస్వామి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు శివ నాథ్ ను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్న ఉషోదయం జూన్ 4వ తేదీన ఉదయించాలని...చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలనే ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని వేంకటేశ్వరస్వామని కోరుకోవటంతో పాటు.. రాష్ట్ర ప్రజలందరిపై స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు కేశినేని శివనాథ్ తెలిపారు.

## ఏపీ నాయకుల్లో ఎగ్జిట్ పోల్స్ టెన్షన్.

# ఎవరి ధీమా వారిదే..



**తిరువూరు జూన్ 3 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ఫలితాలపై గతంలో ఎన్నడూ లేనంత ఉత్కంఠ నెలకొంది. ఎన్నికలు నువ్వా నేనా అన్నట్టుగా సాగడమే ఇందుకు ప్రధాన కారణం. పోలింగ్ ముగిసిన వెంటనే విజేతలు ఎవరనే దానిపై మొదలైన సస్పెన్స్.. ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎగ్జిట్ పోల్స్‌తో దీనిపై ఓ స్పష్టత వస్తుందని భావించినా.. అందులోనూ సేమ్ సీన్ కనిపించడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. పలు ఎగ్జిట్ పోల్స్ వైసీపీదే విజయం అంటుంటే.. మరికొన్ని మాత్రం ఏపీలో కింగ్ కూటమే అని అంచనా వేశాయి. దీంతో గత 20 రోజులుగా ఫలితాలపై కొనసాగుతున్న ఉత్కంఠ మరింత పెరిగిపోయింది.భిన్నమైన అంచనాలు ప్రకటించిన ఎగ్జిట్ పోల్స్ రాజకీయ పార్టీ శ్రేణులను కన్ఫ్యూజన్‌లో పడేశాయి. తమకు అనుకూలంగా ఉన్న ఎగ్జిట్ పోల్స్ నిజమవుతాయని.. ప్రత్యర్థులకు అనుకూలంగా ఉన్న ఎగ్జిట్ పోల్స్ ఫేక్ అంటూ నేతలు విమర్శలు గుప్పించారు. ఎగ్జిట్‌పోల్స్ గందరగోళంగా ఉన్నాయని.. లోకల్ సర్వేలు తమకు పాజిటివ్‌గా ఉన్నాయని వైసీపీ తెలిపింది. ఓట్ల లెక్కింపు సమయంలో ప్రతీక్షణం అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలకు సూచించారు వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి.ఇక కూటమి అభ్యర్థులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన టీడీపీ అధినేత చంద్రబాబు.. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు కూటమికే సానుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించబోతున్నామన్నారు. వైసీపీ అల్లర్లకు పాల్పడే అవకాశం ఉందని.. కౌంటింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలని నేతలకు సూచించారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్డీఏ విజయం ఖాయమన్నారు బీజేపీ నేత సీఎం రమేష్. కౌంటింగ్‌లో కూటమి ఏజెంట్లు ఎవరు సహనం కోల్పోవద్దని సూచించారు.మొత్తానికి తుది ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ క్లియర్ పిక్చర్ ఇవ్వకపోవడంతో.. ఫలితాలు మంగళవారంవెలువడు తాయి(జూన్ 4) వరకు నేతలంతా ఉత్కంఠగా వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

## తండ్రి జ్ఞాపకార్థం హోమియో వైద్యశాలకు విరాళం



**ఆగిరిపల్లి ,జూన్ 3 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి గ్రామంలోని హోమియో వైద్యశాల అభివృద్ధి పనులకు రామ్మోహన రాజు (సహో రారాజు) తన తండ్రి స్వర్గీయ రఘుపతి రాజు జ్ఞాపకార్థం గవర్నమెంట్ హోమియో హాస్పటల్ అభివృద్ధి పనులకు పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా హోమియో డాక్టర్ డి రజిత మాట్లాడుతూ వైద్యశాల అభివృద్ధికి రామ్మోహన్ రాజు సహకరించటం చాలా స్ఫూర్తి దాయకమని దాతలు ఇలా ముందుకు వచ్చి తమ శక్తి కొద్దీ విరాళాలు అందజేసి హోమియో వైద్యశాల అభివృద్ధికి సహకరించాలని, హోమియో వైద్యశాలకు వచ్చే ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వబడునని, వైద్యశాల ఆవరణలో ఆడవారికి, మగవారికి వేరువేరుగా ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్నామని దీన్ని అందరూ సద్వినియోగపరుచుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ డి రజిత తెలిపారు

## షిరిడి సాయి మందిరంలో సాయిబాబా నిజపాదుకలు



**బంటుమిల్లి 03 జూన్ (ఆంధ్రపత్రిక) :** బంటుమిల్లిలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కనగల బైపాస్ రోడ్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రక్కన గల సాయిబాబా మందిరం నందు షిరిడి నుంచి తీసుకువచ్చిన సాయిబాబా వారి నిజపాదకలను భక్తుల దర్శనార్థమై ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఉంచడం జరిగింది. ఈ సాయిబాబా వారి నిజపాదకులు దర్శించి భక్తులు భక్తి పరవశంలో మునిగితేలారు . చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి పాదుకలను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఫలితాల వెల్లడిలో జాప్యం జరగకుండా వహించాలి

**ఆర్వోలకు సూచించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున- మీడియా ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా మీడియాకు వివరాలు అందజేయాలని సూచన**



**విశాఖపట్టణం, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన వెంటనే రౌండ్ వారీ ఫలితాలను ఎప్పటికప్పుడు వెల్లడించాలని, జాప్యం జరగకుండా చూసుకోవాలని ఆయా నియోజకవర్గాల ఆర్వోలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున సూచించారు. వెంటవెంటనే నిర్దేశిత వెబ్ సైట్లలో అప్లోడ్ చేయటంతో పాటు మీడియాకు కూడా ఫలితాలను మీడియా ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై ఆర్వోలకు దిశానిర్దేశం చేశారు. కౌంటింగ్ ఏజెంట్లకు కనీస వసతులు కల్పించాలని, జాతీయ, ప్రాంతీయ గుర్తింపు పొందిన పార్టీల వారికి ముందు వరుసలో, రిజిస్టర్ అయ్యి గుర్తింపు పొందని పార్టీల ఏజెంట్లకు రెండో వరుసలో, స్వతంత్ర అభ్యర్థుల తాలూక ఏజెంట్లు మూడో వరుసలో కుర్చీలు వేయాలని సూచించారు. వారికి తాగునీటి వసతి కౌంటింగ్ కేంద్రం కింది భాగంలో ఏర్పాటు చేయాలన్నారు. చెల్లింపు విధానంలో ఏజెంట్లకు భోజనం సమకూర్చాలని చెప్పారు. కేంద్రంలోపలకి వచ్చే ఏజెంట్లు ఫోన్లు తీసుకురావడానికి వీలు లేదని, ఒక బాల్ పాయింట్ పెన్ను లేదా పెన్సిల్, తెల్లకాగితం తెచ్చుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏజెంట్లు రౌండ్ల వారీ ఫలితాలను, ఇతర వివరాలను రాసుకోవడానికి వీలుగా అభ్యర్థుల వివరాలతో కూడిన జాబితాలను ఆర్వోలు అందించవచ్చని సూచించారు.

ఆర్వోలు అన్ని అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఆత్మ విశ్వాసంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ చెప్పారు. సంయమనం పాటించాలని, క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి తక్షణ నిర్ణయం తీసుకోవాలని సూచించారు. డేటా ఎంట్రీ సిబ్బందిని, నివేదికల జాబితాను అందుబాటులో ఉంచుకోవాలని, ఫలితాల వివరాలను ఈసీఐ ఎన్కోర్ వెబ్ సైట్లో అప్ లోడ్ చేయాలని, అదే విధంగా మీడియాకు కూడా నిర్దేశిత అధికారుల ద్వారా సమాచారం అందజేయాలని పేర్కొన్నారు. ఈటీపీబీఎస్ ద్వారా వచ్చిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను జూన్ 04వ తేదీ ఉదయం 7.59 గంటల వరకు కూడా అనుమతించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. పోస్టల్ డిపార్ట్మెంట్కు వచ్చిన ఆయా బ్యాలెట్లు నిర్ణీత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని, పోలీసు శాఖ వారితో మాట్లాడి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఉదయం 6.00 గంటలకు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్‌లను తెరవాలని, ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్లను ఉదయం 7.30 గంటలకు తెరవాలని సూచించారు. ఈ ప్రక్రియ అంతా అభ్యర్థులు లేదా ఏజెంట్ల సమక్షంలో జరగాలని, వీడియోగ్రఫీ చేయాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు విషయంలో ఈసీ ఇచ్చిన ఆదేశాలను, నిబంధనలను అనుసరించాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏజెంట్లతో సుబ్బారెడ్డి వీడియో కాన్ఫరెన్స్



**విశాఖపట్నం, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి అభ్యర్థులకు సంబంధించిన కౌంటింగ్ ఏజెంట్లతో రాజ్యసభ సభ్యుడు, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బాలయ్య శాస్త్రి లేఔట్ లోని ఉత్తర నియోజకవర్గం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్క ఏజెంటు అభ్యర్థిని డిక్లర్ చేసేంత వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మనకు సంబంధించిన ఓటు పొరపాటున వేరే వాళ్ళ దగ్గరికి వెళ్లిన తక్షణమే రాతపూర్వకంగా ఆర్ఓ కి లెటర్ ఇవ్వాలని సూచించారు. ఉదయం 6 గంటలకు అంతా పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. ఎగ్జిట్ పోల్స్ సర్వేలు విషయంలో ఎప్పుడు కూడా లోకల్ గా ఉండే సర్వేలో చూసుకోవాలని అన్నారు. అత్యధిక ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వేశారని, దేవుడు ఆశీస్సులు, ప్రజల దీవెనలతో మన నాయకుడు వైస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు , వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఎస్ ఆర్ షాపింగ్ మాల్ అధినేత గోపీనాథ్ రెడ్డి , సత్తి నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చందన స్వామిని దర్శించుకున్న "వాసుపల్లి"

**విశాఖపట్నం, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** విశాఖపట్నం శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారిని, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సోమవారం దర్శించుకున్నారు. స్వామి వారి గర్భగుడిలో తులసి మాల సమర్పించి స్వామివారిని దర్శించి తిలకించారు. అనంతరం కప్ప స్తంభం వద్ద ఆలింగం చేసుకొని స్వామివారిని స్మరించుకున్నారు. దక్షిణ నియోజకవర్గంతో పాటు విశాఖ, ఉత్తరాంధ్ర ప్రజలను రక్షించుకుంటున్న ద్వయవతారంలో దర్శనమిచ్చే చందన స్వామి చల్లని ఆశీస్సులు సమస్త జీవరాశులపై ఉండాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆ నరసింహస్వామి ని వేడుకున్నారు.



## కమనీయం శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి కల్యాణం

**విశాఖపట్నం, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి నిత్య కల్యాణం సోమవారం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్స వమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనా మాలతో సంకల్పం చెప్పి పాం చరాత్రాగమ శాస్త్రం విధాన ంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణ ధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మం త్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



## శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు పేపర్ క్రాఫ్ట్ మేకింగ్ శిక్షణ




**వేపాడ,జూన్,3(ఆంధ్రపత్రిక):** వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు అనుగుణంగా వేపాడ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు పేపర్ క్రాఫ్ట్ మేకింగ్ చేయించడం జరిగింది. అలాగే ప్రతిరోజు పిల్లలచే వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. వేసవి శిక్షణలో భాగంగా గ్రంథాలయంలో చేపట్టే ఈ కార్యక్రమాల్లో విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలని గ్రంథాలయ శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు.

## అందేవారిమెరకలో ఘనంగా ముగిసిన శ్రీ రామాంజనేయ స్వామి జన్మదిన వేడుకలు



**నరసాపురం,మొగల్తూరు జూన్ 3 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కే.పీ. పాలెం సౌత్ గ్రామం అందే వారి మెరకలో వేంచేసియున్న శ్రీ రామాంజనేయ స్వామి వారి ఆలయం నందు శ్రీ రామాంజనేయ స్వామి జన్మ దినోత్సవ వేడుకలు మూడు రోజులు అనంతరం ఆలయ ఆవరణలో సోమవారం ఉదయం అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి కమిటీ సభ్యులు గ్రామానికి చెందిన భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు అత్యంత వైభవముగా నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 1000 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదమును స్వీకరించారు.

## ఓట్ల లెక్కింపులో ఈసీ నిబంధనలు పాటించాలి

**హ్యాండ్ హెూల్డ్ శిక్షణలో కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున**



**విశాఖపట్టణం, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** ఓట్ల లెక్కింపులో ఎన్నికల సంఘం పేర్కొన్న నిబంధనలు, ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా ఇచ్చిన ఆదేశాలను పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేలా అధికారులు, సిబ్బంది పూర్తిగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

పార్లమెంటు స్థానానికి పోలైన పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు కేటాయించిన అధికారు లకు, సిబ్బందికి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఈఈఈ బ్లాక్ లో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రంలో సోమవారం ప్రత్యక్ష శిక్షణ శిబిరం నిర్వహించారు. బ్యాలెట్ ఓట్లను విభజించుట, లెక్కించుట, నివేదికలు తయారు చేయుట తదితర అంశాలపై పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ అవగాహన కల్పించారు. వాలిడ్, ఇన్వాలిడ్ ఓట్లను విభజించిన తర్వాత అనుసరించాల్సిన పద్ధతులు, విధివిధానాల గురించి వివరించారు. ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.

పార్లమెంటు నియోజకవర్గ కౌంటింగ్ పరిశీలకులు, పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్ తో కలిసి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ పలు అంశాలపై లెక్కింపు విధుల్లో భాగస్వామ్యమయ్యే అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలని, ఆ మేరకు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని చెప్పారు. సందేహాలుంటే శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని, ఆత్మ విశ్వాసంతో విధులు నిర్వర్తించాలన్నారు.

విధులకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ విధిగా ఐడీ కార్డులు ధరించాలని, మొబైల్ ఫోన్లను తీసుకురావద్దని సూచించారు. నిర్ణీత సమయానికి కేంద్రానికి చేరుకోవాలని, పోలీస్ సిబ్బందికి సహకరించాలని పోలీసు కమిషనర్ డా.ఎ. రవిశంకర్ విజ్ఞప్తి చేశారు. శిక్షణ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఏఆర్వోలు, అదనపు ఆర్వోలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శారదా మెటల్స్ కంపెనీ అధ్వర్యంలో మొక్కలు ప్లాంటేషన్





**కొత్తవలస,జూన్,3(ఆంధ్రపత్రిక):** మండలంలో కంతకాపల్లి పర్దిలో ఉన్న శారదా మెటల్స్ యాజమాన్యం అధ్వర్యంలో ఎంపీ స్కూల్ కంటకాపల్లి, చినరావు పల్లి లొ స్కూల్ విద్యార్థులచే సమారు 320 మొక్కలను నాటడం జరిగింది, శారదా మెటల్స్ యాజమాన్యం అధ్వర్యంలో చుట్టు ప్రక్కల గ్రామాల అభవృద్ధికి చేపడుతున్న తరుణంలో బాగాంగా సోమవారం రెండు గ్రామాల పాటశాల్లో మొక్కలు నాటడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రభత్ మోహన్ ( సీనియర్ జనరల్ మనేజర్ హెచ్ ఆర్) అనంత్ కుమార్ (హెచ్ ఆర్ ఏం ఏం) సత్యజ్ఞా సింగ్ (జి ఎం ఎలక్ట్రికల్) కె విజయభాస్కర్ (జి ఎం సివిల్)సన్యాసిరావు (డి జి ఎం హెచ్ అర్) ముగడ రమణ (హెచ్ ఎం) భూసాల దేముదు,సర్పంచ్, సచివాలయం సిబ్బంది, వి ఆర్ ఓ లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 7, 8,9 తరగతుల్లో మిగుల సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు**



**వేపాడ,జూన్,3(ఆంధ్రపత్రిక):** మండలంలోని బక్కు నాయుడు పేట ఆదర్శ పాఠశాలలో2024-25 విద్యా సంవత్సరానికి గాను 7,8,9 తరగతుల్లో మిగులు సీట్లు భర్తీకి అర్హులైన విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ ఈశ్వరరావు అన్నారు. ఇందుకు సంబంధించి అర్హులైన విద్యార్థులు జూన్ నెల 10వ తేదీలోగా బక్కు నాయుడుపేట ఆదర్శ పాఠశాల నందు దరఖాస్తులను సమర్పించాలన్నారు. దరఖాస్తు రుసుము ఓ.సి, బి.సి విద్యార్థులు రూ. 150లు, ఎస్సీ, ఎస్టీ,కేటగిరీకి చెందిన విద్యార్థులకు రూ. 75లు,దరఖాస్తుతో చెల్లించాలి అన్నారు. దీనికి సంబంధించి ప్రవేశ పరీక్ష ఈనెల 11న ఉదయం 9 గంటలకు పాఠశాల నందునిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేయగోరు విద్యార్థులందరూ ఈ ప్రవేశ పరీక్షకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ ఈశ్వరరావు కోరారు.

## అన్న సమారాధనతో ముగిసిన హనుమాన్ జయంతి వేడుకలు



**నరసాపురం/మొగల్తూరు జూన్ 3 (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామం పంచాయతీ రోడ్డులో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నందు శనివారం ఉదయం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ నిర్మాత పేరుపాలెం సౌత్ గ్రామ మాజీ సర్పంచ్, మొగల్తూరు మండల సర్పంచుల ఛాంబర్ మాజీ అధ్యక్షులు మేళం సత్య సోమ రంగనాథన్(బన్ను) ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమై సోమ వారం ఉదయం జరిగిన భారీ అన్నసంత ర్పణ కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. హనుమాన్ జయంతి వేడుకలు సందర్భం గా స్వామివారి ఆలయం నందు గ్రామానికి చెందిన పాలపర్తి గణేష్-రత్నకుమారి, నేతల నరసింహా రావు-ధనలక్ష్మి, నేతల రాఘ వులు-పెద్దింట్లు దంపతులు శ్రీ అభయాంజనేయ స్వామి వారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ప్రసాదమును స్వీకరించారు. నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిని పర్యవేక్షణ నిర్వహించారు.

## ఏపీలో కూటమిదే ఘనవిజయం

**మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** మంగళవారం జరగనున్న ఓట్లు లెక్కింపు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్లో కూటమిదే ఘనవిజయం అని మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారిని సోమవారం గంటా శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ,5 ఏళ్లుగా రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలకు మంగళవారం వెలువడనున్న ఫలితాల తో మోక్షం లభించబోతుందన్నారు. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ ఏకపక్షంగా కూటమిదే విజయం అని చెప్పాయన్నారు. ప్రజల్లో వైసీపీ ప్రభుత్వం పై వ్యతిరేకత పెరిగిందని, దీంతో అర్ధరాత్రి వరకు టిడిపికి ఓటు వేసేందుకు లైన్లో వేచి ఉన్నారని ఆయన జోష్యం చెప్పారు. భీమిలి నియోజకవర్గం లో తనకు 25 వేలకు పైగా మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖలో 7 అసెంబ్లీ స్థానాలు, పార్లమెంట్ స్థానం కూడా కూటమి అభ్యర్థులు గెలుచుకొని, వైసీపీని బంగాళాఖాతంలో కలిపేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ఎటువంటి విధ్వంసాలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జి సీతం రాజు సుధాకర్, గంటా రవితేజ, విల్లూరి భాస్కర్, వరుకూటి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోనేరులో ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి



**వేపాడ,జూన్,3(ఆంధ్రపత్రిక):** మండల కేంద్రం వేపాడ తాగునీటి కోనేరులో వల్లంపూడి గ్రామాని కి చెందిన తాడాన వెంకటరావు( 40) ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు, కుటుంబ సభ్యులు అందించిన సమాచారం ఇలా ఉంది. వల్లంపూడికి చెందిన తాడాన వెంకటరావు ఆదివారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో ఇంటి నుండి కళ్లానికి వెళతానని బయటకు వెళ్లాడని, రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో వారు వెతికారనికుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 4గంటల ప్రాంతంలో వేపాడ కోనేటిలో ఎవరో పడి మృతి చెందారన్న వార్త రావడంతో అనుమానం వచ్చి మృతుడు అక్క గండి పడాల కనక కోనేరు వద్దకు వచ్చిమృతి జహాన్ని పరిశీలించి తన తమ్ముడు వెంకట రావేనని గుర్తించింది. స్నానానికి వెళ్లి ఉంటాడని కోనేరులో స్నానం కోసం దిగిన తనకు ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు పడి మృతి చెంది ఉంటాడు అంటున్నారు. మృతుడుకు భార్య హిందు,ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు భార్య పిల్లల చదువు నిమిత్తం తన కన్నవారి గ్రామమైన లక్కవరపుకోట మండలం కొట్యాడ గ్రామంలో ఉంటుంది.

భర్త మృతి వార్త తెలుసుకున్న హిందు సంఘటన స్థలానికి వచ్చి కన్నీరు మున్నీరుగా విలపించడం స్థానికులను కన్నీరు పెట్టించింది. మృతుడు భార్య హిందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లంపూడి ఏ.ఎస్.ఐ రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శృంగవరపుకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ముగిసిన రాష్ట్ర ఐద్వా శిక్షణ తరగతులు




**నరసాపురం/మొగల్తూరు జూన్ 3 (ఆంధ్రపత్రిక):** విద్య అవకాశాల్లో యువతులను మెరుగుపరిచి, రక్షణ కల్పించడం ప్రథమంగా ప్రభుత్వాలు చేపట్టాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి అన్నారు. చివరి రోజు సోమవారం జరిగిన ఐద్వా శిక్షణా తరగతులు ఆమె మాట్లాడారు. కేంద్రం, రాష్ట్రంలో రాబోయే రోజుల్లో కొత్త ప్రభుత్వాలు కొలువు తీరనున్నాయి. ప్రేమ పెళ్లి పేరుతో యువతులపై పై దాడులు దారుణంగా పెరిగాయని పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో ఇటీవల జరిగిన ప్రేమ ఉన్మాదిఘాతకం తీవ్రంగా ఖండించామన్నారు .చదువుకున్న యువతల మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. వీరికి రక్షణ కల్పించేందుకు యువకులను తప్పుదారి పట్టిస్తున్న లైంగిక, అసభ్యకర వీడియోలను, మత్తు పదార్థాలను, మద్యాన్ని నియంత్రించడం అరికట్టడంలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. లైంగిక విధింప కేసుల్లో నిందితులకు తక్షణం శిక్షలపడేలా ప్రభుత్వాలు చూడాలన్నారు. లైంగిక వేధింపులు కేసులో తక్షణం విచారణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక విద్యలో3,4,5 తరగతులను వేరే చేయడంతో ఆడపిల్లలు పెద్ద ఎత్తున ప్రాథమిక విద్యకు దూరం అయారన్నారు. దీనిని ప్రభుత్వం చక్కదిద్దాలన్నారు.

చదువులు పేరుతో విద్యార్థులకు ట్యాబ్ పేరుతో హడావిడి కాకుండా నాణ్యతను పెంచే విద్యను అమలు చేయాలన్నారు. బాలురుతో పోటీ పడుతున్న బాలికలకు ఉన్నత విద్యను అభ్యసించడానికి అవకాశాలు మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం ద్వారా మహిళా రిజర్వేషన్ అమలు చేసి కల్పించే చర్యలను చేపట్టాలన్నారు .పట్టణ ఉపాధి చట్టాన్ని చేసే ప్రయత్నం చేయాలని కోరారు. మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై రానున్న కాలంలో అన్ని జిల్లాల్లో కార్యక్రమాలు చేపట్టి మహిళలను ఐక్యం చేసేందుకు పూనుకోవాలని కార్యకర్తలకు స్టడీ క్యాంపు ముగింపు సందర్భంగా రమాదేవి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రజాతంత్ర పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, అధ్యక్షురాలు కేతా పద్మజ, ఎస్ ఉదయ్ కుమారి, ఎస్ జె ప్రభ, మీ శ్యామల హేమలత ప్రశాంతి సరోజిని యశోద తదితరులు పాల్గొన్నారు.

### ధర్మవరం సబ్ డివిజన్లో ఎటువంటి గొడవలు,

# అల్లర్లు జరగకుండా చూడడమే మా లక్ష్యం



**ధర్మవరం, జూన్ 03(ఆంధ్రప్రత్రిక) :** ధర్మవరం డివిజన్ సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు గొడవలు అల్లర్లు జరగకుండా చూడడమే మా లక్ష్యము అని ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లో 144 సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున ఎక్కడ కూడా నలుగురు కంటే ఎక్కువ మంది గుముకూడి కూడా రాదని అలా గుమ్మ కూడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్నిచోట్ల తగిన బందోబస్తు కాన్ఫెన్టివ్ కాయిల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా ఇమ్మాత్మక ఘటనకు పాల్పడిన విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగిందన్నారు. కలెక్టర్ ఉత్తర్వులు ప్రకారం బాణాసంచా నిల్వ ఉంచడం క్రయవిక్రయాలు చేయడం కాల్ చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ప్రజలందరూ సమయస్ఫూర్తితో ఉంటూ ఎన్నికల కౌంటింగ్ కూడా సజావుగా పూర్తి అయ్యేలా ప్రజలు సహకరించాలని తెలిపారు. సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా బెదిరింపులకు పాల్పడే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని కేసులు నమోదు చేసి రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని తెలిపారు. ఇప్పటికే సమాజ అశాంతికి కారణమైన వారిని గుర్తించి 14 మందిపై జిల్లా బహిష్కరణకు 14 మందితో కూడిన జాబితాను కలెక్టర్కు పంపించి జిల్లా బహిష్కరణకు అనుమతి కూడా పొందడం జరిగిందన్నారు. జూన్ 5వ తేదీ వరకు మద్యం అమ్మకాలు పూర్తిగా నిషేధమని, అపరిచితులు అనుమానితులు లాడ్జిలో బస చేయకూడదని, పందాలు కాయకుండా లాడ్జిల్లో తనిఖీలు ముమ్మరం చేశామని, మద్యం సేవించి గొడవలకు కారణమయ్యే అవకాశం ఉన్న హోటల్లో కూడా క్షుణ్ణంగా చెకింగ్ లు చేయడం జరిగిందని తెలిపారు.

కౌంటింగ్ వేల సత్ప్రవర్తనతో జీవించాలని, ప్రశాంతంగా మెలగాలని సూచిస్తూ రౌడీ షీటర్లకు, ట్రబుల్ మాంగెర్స్, హిస్టరీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా సబ్ డివిజన్ పరిధిలోని సమస్య ఆత్మక గ్రామాలు కానీ కాలనీలలో అల్లర్లు ఘర్షణలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు భాగంగా ప్రాథమిక దశలోనే తుంచి వేయడానికి డ్రోన్ కెమెరాలతో నిఘా వేశామని తెలిపారు.

### హనుమంత వాహనంపై

## శ్రీ కోదండరాముడిగా వేణుగోపాలుడి అభయం



**తిరుమల,జూన్03(ఆంధ్రపత్రిక):** కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజైన సోమవారం ఉదయం 7.30 గంటలకు శ్రీ కోదండరామస్వామి అలంకారంలో హనుమంత వాహనంపై శ్రీ వేణుగోపాల స్వామి భక్తులకు అభయమిచ్చారు. మంగళ వాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ ఆలయ మాడ వీధుల్లో కోలాహలంగా వాహనసేవ జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతుల సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. వాహన సేవలో ఆలయ ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ సోమ శేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సందర్భంగా పటిష్ఠ భద్రత



**హిందూపురం, జూన్ 3 (ఆంధ్రపత్రిక) :** హిందూపురంలోని బిట్స్ కళాశాలలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాలలో విధులలో నిర్వహించనున్న పోలీస్ అధికారులు,సిబ్బందికి కౌంటింగ్ బందోబస్తు విధులపై జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి (బ్రీఫింగ్) దిశ నిర్దేశాలు చేశారు. కౌంటింగ్ సందర్భంగా ప్రతి పోలీస్ ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. కౌంటింగ్ సెంటర్ లోపలికి ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీలు చేసి వారి వద్ద అనుమతి పాసులు ఉంటేనే పరిశీలించి లోపలికి పంపాలని, మొబైల్ ఫోన్స్,ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదన్నారు. అభ్యర్థులకు కేటాయించిన ప్రదేశాలలో వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చర్యలు చేపట్టాలన్నారు. ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు నిర్వహించాలన్నారు. 144సెక్షన్ అమలులో ఉన్నందున 4 కంటే ఎక్కువ మంది ఉండకుండా చూడాలన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు,సమావేశాలు నిర్వహించడానికి అనుమతులు లేవన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా బందోబస్తులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా,అప్రమత్తతో విధులు నిర్వర్తించి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా అందరూ బాగా సమిష్టితో పనిచేయాలని ఎస్పీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్ విష్ణు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అల్ట్రా ప్రీమియం టీవీలపై

## సామ్‌సంగ్ బిగ్ టీవీ డేస్ సేల్




**విజయవాడ,జూన్ 3(ఆంధ్రపత్రిక) :** భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, అల్ట్రా ప్రీమియం నియో క్యూఎల్ఈడీ, ఓఎల్ఈడీ, క్రిస్టల్ 4కె యుహెచ్డీ టీవీలతో సహా తన పెద్ద టీవీలపై అద్భుతమైన ఆఫర్లను ప్రకటించింది. స్టేడియంను ఇంటికి తీసుకురావడం ద్వారా వినియోగదారుల వినోద అనుభవాన్ని మెరుగుపరచడానికి టీ20 క్రికెట్ప్రపంచ కప్ కోసం 'బిగ్ టీవీ డేస్' ఆఫర్లు ప్రవేశపెట్టబడ్డాయి. 'బిగ్ టీవీ డేస్' సమయంలో, కొనుగోలు చేసిన టీవీని బట్టి రూ. 89,990 విలువైన సెరిఫ్ టీవీ లేదా రూ. 79,990 విలువైన సౌండ్‌బార్ ఉచితంగా పొందుతారు. వినియోగదారులు రూ. 2990 నుండి మొదలయ్యే సులభమైన ఈఎంఐని, 20 శాతం వరకు క్యాష్‌బ్యాక్‌ను కూడా పొందవచ్చు. ఈ ఆఫర్‌లు ఈ నెల 30వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి.

### అందుబాటులోకి

## మెన్ ఆఫ్ ప్లాటినం క్రికెట్ గేమ్ డే స్టైల్ ప్లే బుక్

**విశాఖపట్నం,జూన్ 3 (ఆంధ్రపత్రిక) :** కొత్త క్రికెట్ సీజన్ సందర్భంగా ఇష్టమైన జట్టుకు మద్దతు తెలుపుతున్న వేళ, తాజా మెన్ ఆఫ్ ప్లాటినం కలెక్షన్ నుండి స్టేట్‌మెంట్ పీస్ లతో గేమ్-డే రూపాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవచ్చని ప్లాటినం కి సంబంధించిన సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ప్రపంచంలోని అత్యంత విలువైన అరుదైన లోహాలలో ప్లాటినం ఒకటన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రదేశాలలో మాత్రమే ప్లాటినం లభిస్తుందన్నారు. ఎవరైనా స్టాండ్‌ల నుండి ఉత్సాహంగా జట్టును ప్రోత్సహిస్తున్నా , స్నేహితులతో కలిసి గేమ్‌ని వీక్షించినా లేదా సమీపంలోని స్పోర్ట్స్ బార్‌లో మ్యాచ్‌ని స్క్రీనింగ్‌లో చూసినా, ప్లాటినం ఆభరణాలు వారి బృందానికి అధునాతనతను జోడించగలవన్నారు. సొగసైన చైన్‌లు, బోల్డ్ రిస్ట్‌వేర్ నుండి స్టేట్‌మెంట్ రింగ్‌ల వరకు, ప్లాటినం జ్యువెలరీ పీస్‌లు మీ రూపాన్ని ఆధునిక సొగసుతో , అండర్ స్టేటెడ్ ఆకర్షణతో పెంచుతాయన్నారు. మెన్ ఆఫ్ ప్లాటినం నుండి స్టేట్‌మెంట్ పీస్ లతో గేమ్ రోజున ఒక స్టైలిష్ స్టేట్‌మెంట్ చేయాలని, క్రికెట్ పట్ల ఉన్న అభిరుచిని మరియు నిష్కళంకమైన శైలిని ప్రతిబింబిస్తూ మెటల్ యొక్క అరుదైన విలువైనతను ప్రదర్శిస్తుందన్నారు.మెన్ ఆఫ్ ప్లాటినం యొక్క తాజా కలెక్షన్ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉందన్నారు. ఈ క్రికెట్ సీజన్‌లో మీకు ఇష్టమైన జట్టుతో మీరు వున్న వేళ, ఖచ్చితంగా మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టే కొన్ని స్టేట్‌మెంట్ పీస్‌లు ఉన్నాయని, మరిన్ని వివరాలకు మెన్ ఆఫ్ ప్లాటినం వెబ్సైట్ ను సందర్శించాలని కోరారు.

## ఎన్నికల సర్వేలకు నోరు మూయించిన పరిపూర్ణానంద స్వామి



**హిందూపురం, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎన్నికల వేడి రోజు రోజుకి పుంజుకొచ్చింది. కేంద్రంలో ఓ పార్టీ, రాష్ట్రంలో మరో పార్టీ అధికారం చేపడుతుందని ఇప్పటికే వివిధ సంస్థల సర్వేలు, జ్యోతిష్కులు తదితరులు బల్ల గుద్ది చెప్పారు. అయితే సర్వే సంస్థలు, జ్యోతిష్కులు తదితరులు ఆయా పార్టీలకు అమ్ముడుపోయి ఆయా పార్టీలకు విజయం చేకూరుతుందని మెసేజ్ల ఇచ్చారని పరిపూర్ణానంద స్వామి ఆరోపణ చేశారు. ప్రజల నాడి ఏమాత్రం పట్టించుకోకుండా ఓ పక్క మీడియా మరో ప్రక్క సర్వే సంస్థలు, జ్యోతిష్కులు డబ్బుల కోసం ఆయా పార్టీల విజయం చేకూరుతుందని తెలపడం జరిగిందని విమర్శించారు. సోమవారం పట్టణంలో కాకినాడ శ్రీ పీఠం పీఠాధిపతి, హిందూపురం అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న పరిపూర్ణానంద స్వామి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్ర విజయాలపై పలు వివరాలు వెల్లడించారు. కేంద్రంలో బిజెపి సారథ్యంలో నరేంద్ర మోడీ సొంత బలంతో మూడోసారి అధికారం చేపట్టడం ఖాయమని తెలిపారు. ఇదే విధంగా దేశంలోనే ఎన్నడూ లేని విధంగా ఏపీలో జరిగిన ఎన్నికలు మరింత ఉత్కంఠకు దారితీస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కావాలి జగన్, పోవాలి జగన్ అనే నినాదంతో ఎన్నికలు జరగడం జరిగిందన్నారు. రాజకీయ అనుభవజ్ఞుడు, రాజకీయ చాణిక్యుడు నారా చంద్రబాబు నాయుడు ఈసారి అధికారంలోకి రావాలని ఎంతో తాపత్రాయపడ్డాడని అయితే వాటికి అడ్డుకట్ట వేయడానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఆయనకున్న రాజకీయ పరిజ్ఞానంతో ఎన్నికలు నిర్వహించడంలో సక్సెస్ అయ్యారన్నారు. నాకు తెలిసిన ప్రముఖ విజ్ఞానవంతుడు, తాను నమ్మే వ్యక్తి గతంలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల సర్వే నిర్వహించిన ఓ వ్యక్తి 2024 లో ఏపీలో కచ్చితంగా వైసిపి దాదాపు 123 అసెంబ్లీ సీట్లు కైవసం చేసుకుంటుందని ఖరాఖండిగా చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆయన మాటలు ఎప్పుడు కూడా అబద్ధం కాలేదని ఆయన చెప్పినవన్నీ నిజమయ్యాయన్నారు. 2014లో రాష్ట్రంలో టిడిపి, 2019 వైసీపీ అధికారంలోకి వస్తుందని ఆయన చెప్పడం జరిగింద న్నారు. ప్రస్తుతం ఆయన తనకున్న పరిజ్ఞానంతో సర్వే నిర్వహించి వైసిపి అత్యధిక సీట్లతో అధికారం చేపడుతుందని చెప్పడం జరిగింద న్నారు. ఇదేవిధంగా ఆరా మస్తాన్ చేసిన సర్వే లో కూడా వైసీపీ అధికారంలోకి వస్తుందని తెలపడం జరిగిందన్నారు. ఆరా మస్తాన్ సర్వే చాలా నిష్పక్షపాతంగా ఉంటుందని ఆయనపై ఎలాంటి అనుమానం లేదని ఇప్పటికే తెలంగాణ, ఏపీలో ఆయన చేసిన సర్వేలు నిజం అయ్యాయన్నారు. ఇందులో ఎలాంటి సందేహం లేదని కచ్చితంగా రేపు ఫలితాలు చూడండి వైసిపి అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని పరిపూర్ణానంద స్వామి గంటాపతంగా చెప్పారు.

## ఘనంగా పాశిం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు



**గూడూరు,జూన్03(ఆంధ్రపత్రిక):** నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ గూడూరు నియోజకవర్గం అభివృద్ధిని కోరుకు పనిచేసే పాశిం సునీల్ కుమార్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఉన్నత పదవులు పొందాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ రెడ్డి కోరారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేపాశిం సునీల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మెప్మా పునరావస కేంద్రంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన ఓడిపోయిన ప్రజలకు నిరంతరం సునీల్ కుమార్ అందుబాటులో ఉన్నారని గతంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేశారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు పొంది ఆయురారోగ్యాలతో ఉండాలని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు,పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, శివకుమార్, నరసింహుల నాయు డు, వెంకటేష్, శ్రీధర్, లీలావతి, కల్పనా,భారతి తదితరులు పాల్గొన్నారు.

## సోమల పోలీసుల కనుసన్నల్లోనే..

**సోమల, మే 3 ఆంధ్రపత్రిక:** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సోమల మండలంలో ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా సి.ఐ .కృష్ణా రెడ్డి మీడియా తో మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల వెలువడుతున్న నేపథ్యంలో 03, 04, 05 తేదీలను డ్రై డే గా జిల్లా అధికారులు ఆదేశాల మేరకు ప్రకటించదమైనదని అయన అన్నారు.ఈ క్రమంలో ఎవరైనా మద్యం అమ్మితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబదునని తెలిపారు.సోమల మండలంలో స్వచ్ఛందంగా అన్ని షాపులు బంద్ చేయాలని సూచించారు.ఫలితాలు వెలువడిన అనంతరంవిజయోత్సవ ర్యాలీలు, సమావేశాలు నిర్వహించుట, టపాసులు కాల్చుట చేయరాదని తెలిపారు. మండలంలో 144 సెక్షన్, 30 పోలీసు యాక్టు అమలులో ఉన్నందున, నలుగురు మించి, ఎక్కడా గుంపులు గుమికూడరాదని తెలిపారు. అలాగే ఒక గ్రామములోని నాయకులు, మరొక పంచాయతీలోని వెళ్ళరాదని సూచించారు. కౌంటింగ్ ఫలితాలు వెలువడే క్రమములో ఎవ్వరు గాని ఇతరులను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో ప్రకటనలు గాని పోస్టులు గాని పెట్టకూడదని తెలిపారు. తమ యొక్క సెల్ పోన్ వాట్సప్ మరియు ఫేస్ బుక్ లలో రెచ్చ గొట్టే విధముగా పోస్టులు, ఫోటోలు షేర్ చేయరాదు.అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడునని చౌడేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.కృష్ణ రెడ్డి తెలిపారు.

## కలుగట్లలో జింక మృతి



**ఎమ్మిగనూరు, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని కలుగట్ల గ్రామ పొలాల్లో కుక్కల దాడికి గురై జింక మృతి చెందిందినట్లు గ్రామస్తులు తెలిపారు. పొలంలో జింక పరిస్థితిని గమనించిన గ్రామస్తులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమా చారం అందించగా వెంటనే అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరు కుని పరిస్థితిని సమీక్షించారు. మృతి చెందిన జింకను పంచ నామా నిమిత్తం మేరకు తరలించారని గ్రామస్తులు తెలిపారు.

## కౌంటింగ్ నియమావళిని కచ్చితంగా పాటించాలి



**చౌడేపల్లి,జూన్03(ఆంధ్రపత్రిక):** ఎలక్షన్ కౌంటింగ్ సందర్భముగా 03, 04, 05 తేదీలను డ్రై డే ప్రకటించడం అయినది. కావున లిక్కర్ అమ్మిన ఎడల, కేసులు నమోదు చేసి, జైల్ కు పంపబడుతుందని ఎస్ఐ ప్రతాపరెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ, విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలు నిర్వహించుట, టపాసులు కాల్చుట నిషిద్ధమన్నారు. 144 సెక్షన్, పోలీస్ఆక్ట్ 30 అమలులో ఉన్నందున, నలుగురు మించి, ఎక్కడా గుంపులు గుమికుడరాదన్నారు. చౌడేపల్లి పట్టణంలో దుకాణాలను మూసివేసి స్వచ్ఛంద బందుకు సహకరించాలన్నారు.ఒక గ్రామము లోని నాయకులు, మరొక పంచాయతీలోని వెళ్ళరాదన్నారు. కౌంటింగ్ ఫలితాలు వెలువడే క్రమములో ఎవ్వరు గాని ఇతరులను రెచ్చగొట్టే విధంగా, సోషల్ మీడియాలో ప్రకటనలు గాని, పోస్టులు గాని పెట్ట కూడదన్నారు. సామాజిక మాధ్యమాలలో రెచ్చ గొట్టే విధముగా పోస్టు, ఫోటోలు షేర్ చేయరాదన్నారు.

### ప్రమాదవశత్తు గాయపడిన యువకుడిని

## పరామర్శించిన మాధవరావు దేశయ్



**నందవరం, జూన్ 3(ఆంధ్రపత్రిక):** నందవరం గ్రామానికి చెందిన సాతర్ల రాజన్న కుమారుడు చందు ప్రమాదవశత్తు నాలుగు రోజుల క్రితం బైకు అదుపుతప్పి ప్రమాదానికి గురవడం జరిగింది. ప్రమాదంలో చందు కి తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి నందు చేర్పించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, టీడీపీ నాయకులు మాధవరావు దేశాయ్ కర్నూల్ హాస్పిటల్ కు వెళ్లి గాయపడిన చందును పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు.ఆయన చందు ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, మంచి ఆహారం తీసుకుంటు త్వరగా కోలుకోవాలని చందుకు మనోధైర్యాన్ని కల్పించారు. తమ కుమారుని పరామర్శించడానికి వచ్చినందుకు సాతర్ల రాజన్న కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### చెరువును తలపిస్తున

## నందికొట్కూర్ ప్రభుత్వ ఆసుపత్రి



**నందికొట్కూరు, జూన్ 3 (ఆంధ్రపత్రిక) :** నందికొట్కూరు పట్టణంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ,చుట్టూ ప్రక్కన పోలలోనీ వర్షపు నీరు ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణలో చేరి నిండు చెరువు వలె తలపిస్తోందని సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు సిపిఐ జిల్లా నాయకులు రఘురాం మూర్తి లు అన్నారు. సోమవారం నాడు స్థానిక నందికొట్కూరు పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని సందర్శించి అక్కడి పరిస్థితులను రోగులను అడిగితెలుసుకున్నా రు,,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల వైద్య సదుపాయం కోసం వచ్చేవారికి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వర్షపు నీరు చేరడం వల్ల, ఆస్పత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు, వీపనగండ్ల వాగు వర్షపు నీరు ఉప్పొంగి ఎగువ భాగంలో ఉన్నటువంటి పంట పొలాల్లో చేరి, దిగువ భాగాన ఉన్నటువంటి హాస్పిటల్ నందు చేరడంతో చెరువును తలపిస్తున్నారు, దీనివల్ల ప్రజలకు వైద్య సిబ్బందికి తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత జిల్లా అధికారులు స్పందించి మీరు బయటకు పంపేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, హాస్పిటల్ రోడ్డు వెంట కాలువలు, నిర్మించి వైద్య సిబ్బందికి ప్రజలకు సహకరించాలని కోరారు.

### బంటుమిల్లిలో 10వ అంతర్జాతీయ

## యోగా దినోత్సవ ఉత్సవాలు




**బంటుమిల్లి, 3జూన్ (ఆంధ్రపత్రిక) :** 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఉత్సవాలను జూన్ 1వ తారీఖు నుండి 21వ తారీకు వరకు నిర్వహించనున్నట్లు యోగ శక్తి సాధన సమితి,విజయవాడ వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ డాక్టర్ మాకాల సత్యనారాయణ బంటుమిల్లి గుండా బత్తుల ఆంజనేయులు స్మారక భవనం ఆవరణలో జరిగిన ప్రెస్ మీట్‌లో ప్రకటించారు. ఈ సంవత్సరం 'అసహజ మరణాల తగ్గింపుకు యోగా శక్తి చికిత్స' అనే అంశంపై ప్రజల్లో అవగాహన,వారే తగ్గించుకునే లాగా శిక్షణ మరియు ప్రత్యక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.చివరి రోజు జూన్ 21న యోగశక్తి చికిత్సను ప్రజల్లోకి తీసుకు వెళుతున్న ,ప్రోత్సహిస్తున్న వ్యక్తి లకు,సంస్థలకు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒకప్పుడు సహజ మరణాలు ఎక్కువగా ఉండేవని ఇప్పుడు అసహజ మరణాలు బాగా పెరిగి ప్రజల్లో ఆందోళన పెరిగిందని దానికి సమాధానాలు తెలియజేసి ,జాతిని శాంతింపచేయవలసిన బాధ్యత అందరిపై ఉందని, డాక్టర్ మాకాల సత్యనారాయణ తెలిపారు. హార్ట్ ఎటాక్‌లు, కెన్సర్లు, పక్షవాతాలు, ఊపిరిసమస్యలు, సర్జరీల సంఖ్య గణనీయకంగా పెరిగిపోయిన తరుణంలో 'యోగశక్తి సాధన సమితి 'ప్రజల్లో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని,సమస్యల మూలానికి వైద్యం జరిగేలా ఖర్చు గణనీయకంగా తగ్గేలా వ్యక్తి మరియు కుటుంబ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచేలాగా ,శిక్షణ ఇవ్వడం మరియు ప్రత్యక్ష ప్రదర్శనలను అన్ని ముఖ్య పట్టణాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.భారత సాంప్రదాయ వైద్యం(బిటిమ్)ప్రపంచమంతా ఆచరించేలాగా ప్రపంచం ఆరోగ్య సంస్థ చేపట్టిన ఉద్యమానికి తమ సంస్థ సహకారం అందించినున్నట్లు తెలిపారు.ఈ ప్రెస్ మీట్‌లో కరాటే మాస్టర్ సుజ్ఞానం వెంకటేశ్వరరావు, మరియు అజయ్ ఘోష్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## తెదేపా పార్టీ నాయకుడు చిన్న నర్సింహులు మృతి

### –పార్టీకి తుది శ్వాస వరకు సేవలు



**ఎమ్మిగనూరు, జూన్ 3(ఆంధ్రపత్రిక):** పట్టణంలోని టీచర్స్ కాలనీ చెందిన మండ్రి చిన్న నర్సింహులు తెలుగుదేశం పార్టీ వీరాభిమానిగా నాయకుడుగా ఆర్టిస్ట్‌గా పట్టణ. వార్డు ప్రజలకు సుపరిచితుడిగా మన్ననల పొంది మూడు సంవత్సరాలుగా అనారోగ్యంతో పోరాడి ఆదివారం నిన్న రాత్రి కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. తెలుగు దేశం పార్టీకి ఆర్టిస్ట్‌గా పరిచయం అయి పార్టీకి సేవలు అందిస్తూ కార్యకర్తగా. వార్డు ఇన్చార్జి గా నాయకుడిగా ఎన్నో ఏళ్లుగా పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పని చేస్తున్న తరుణంలో మాయదారి రోగం మధ్యలో దాపరించి అనారోగ్యానికి గురైన మే 13 తేదీ న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి గడప గడపకు తిరుగుతూ పార్టీ విజయం కోసం తుదిశ్వాస వరకు తమ సేవలు మరువలేనవని కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తెలిపారు. సోమవారం ఉదయం తెలుగు దేశం పార్టీ వీరాభిమాని చిన్న నర్సింహులు మరణ వార్త వినగానే తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి మృతుని నివాసం నందు మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేసి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ తెదేపా పు తీరని లోటని చిన్న చిన్న నర్సింహులు సేవలు మరువలేనవని కొనియాడారు. అలాగే తెలుగు దేశం పార్టీ నాయకులు. కౌన్సిలర్లు. కార్యకర్తలు.బంధు మిత్రులు మృత దేహాన్నికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

# బాపయ్య చౌదరి బాపు సేవలు అభినందనీయం

## శాసనమండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు



గుంటూరు : జూన్ 3( ఆంధ్రపత్రిక ): ఉమ్మడి గుంటూరు జిల్లా పెదనందిపాడు గ్రామంలో జన్మించి ఉత్తర అమెరికా తెలుగు సంఘం అధ్యక్షునిగా రెండు భాష రమ్యం సేవే గమ్యం నినాదంతో రెండు సంవత్సరాలు కాలంలో తెలుగు రాష్ట్రాలలోని విద్యార్థులు మహిళలు వయవృద్ధుల కోసం ఇ తోధికంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన నూతి బాపయ్య చౌదరి బాపు కీర్తి అజరామరమని శాసనమండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ అధ్యక్షులు నూతి పాపయ్య చౌదరి రెండు సంవత్సరాల పదవీ విరమణ సందర్భంగా స్థానిక అరండల్ పేట గీత రీజెన్సీ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కార సభ నిర్వహించారు.

జన చైతన్య వేదిక అధ్యక్షులు వి లక్ష్మణ రెడ్డి మా ట్లాడుతూ నాట్స్ అధ్యక్షునిగా బాపయ్య చౌదరి తన తర్వాత వచ్చే అధ్యక్షునికి సేవల ద్వారా టార్గెట్స్ పెట్టారని ప్రశంసించారు. విద్యావేత్త డాక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ మాతృభూమి రుణం తీర్చుకునే అవకా శం ఇచ్చిన బాపయ్య చౌదరి తల్లిదండ్రుల కీర్తి జిల్లా చరిత్రలో నిలిచి పోతుందని తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ పలువురికి స్ఫూర్తి దాయకమన్నారు. సభలో అవగాహన కార్యదర్శి శివరామిరెడ్డి, ముద్దన నాగరాజ కుమారి, పారిశ్రామికవేత్తలు రాఘవయ్య, శేషగిరిరావు, జి ఎస్ ఆర్, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, జన విజ్ఞాన వేదిక, కాకుమాను నాగేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీని వాస్, ప్రజా గాయకుడు పివి రమణ, బాపు తల్లిదండ్రులు, బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జికల్ గ్యాస్ట్రో ఏంటాలజి ఆధ్వర్యంలో అరుదైన ఆపరేషన్ విజయవంతం



గుంటూరు : జూన్ 3( ఆంధ్రపత్రిక ): ప్రభుత్వ ఆసుపత్రి లో సర్జికల్ గ్యాస్ట్రో ఏంటాలజి వైద్యులు పుట్టుక తో వచ్చిన 16 ఏళ్ళ రోగి కి ప్రాణాంతక వ్యాధిని చికిత్స చేసి ఆరోగ్యవంతంగా చేసారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. సోమవారం సర్జికల్ గ్యాస్ట్రో ఏంట్రాలజీ ఓపి లో రోగి వారి తల్లితండ్రులతో కల్సి ఆపరేషన్ వివరాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గుంటూరు నగరానికి చెందిన సాంబశివరావు, కాంచన దేవి దంపతుల పదహారేళ్ళ కొడుకు కు పుట్టుక తో రక్తపు వాంతులు, విరోచనాలు, రక్థ హీనత , తరచూ జ్వరం, ఎదుగుదల లేకపోవడం వంటి లక్షణాల తో బాధ పడుతున్నాడు. పలు ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరిగారు. అయినా ఫలితం కనిపించక పోవడం తో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి కి మే 16 వతేదీన జనరల్ మెడిసిన్ ఓపి కి వచ్చారు. అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు సర్జికల్ గ్యాస్ట్రో ఏంటాలజి ఓపి కి పంపించారని అయన చెప్పారు. సర్జికల్ గ్యాస్ట్రో ఏంటాలజి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అందే కోటి వెంకటేశ్వర రావు రోగికి అన్ని విధాల పరీక్షల చేసి. లివర్ కు ప్రేగుల నుంచి రక్తాన్ని తీసుకునే వెళ్లే నాళం (పోర్టల్ వీన్ ) మూత పడిందని గుర్తించారు. దానివల్ల పేషంట్ ఆహారం సరిగా తీసుకో లేకపోవడం పెరుగుదల లేకపోవడం, ఈసో ఫ్యాజియల్ వారిసిస్, రెక్టల్ వారిసేస్ వల్ల రక్తపు వాంతులు, విరోచనాలు తో బాధ పడుతున్నాడు.

అన్ని విభాగాల సహ కారం తీసుకుని పేషంట్ ఆరోగ్య స్థితిని గమనించామని అయన చెప్పారు. పేషంట్ కు స్ప్లీన్ నెక్టమీ, డి వాస్క్యూలర్ సర్జరీ చేసినట్లు అయన చెప్పారు. దీనివల్ల రక్తపు విరోచనాలు, వాంతులు తగ్గిపోయి, బ్లడ్ సెల్స్ పెరిగడంతో ఆరోగ్యం మెరుగుపడిందని అయన వివరించారు. ఈ సమావేశం లో సర్జికల్ గ్యాస్ట్రో ఏంటాలజి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అందే కోటి వెంకటేశ్వరావు, పాల్గొన్నారు.

# పంచ గ్రహ కూటమి సందర్బంగా శ్రీ విశ్వ కార్మ పీఠం నందు పంచ సూక్త సహిత రుద్రభిషేకం, నవగ్రహ శాంతి హెూమం, రుద్రహెూమం



గుంటూరు : జూన్ 3( ఆంధ్రపత్రిక ): అరుదయిన పంచగ్రహ కూటమి దాదాపుగా 12 సంవత్సరలుగా ఒకమారు జూన్ నెల గాని జులై నెల నందు గాని సంభవించు ఈ పంచగ్రహ కూటమి అసలు ఈ పంచగ్రహ కూటమి అంటే ఏమిటి ?దీని గురించి జ్యోతిష శాస్త్ర పరంగా విశ్లేషణ గావిస్తే వృషభ రాశిలో కి ఈ నెల జూన్ 05 వ తారీఖు సాయంత్రం 7 గంటల నుండి 6 వ తారీఖు సాయంత్రం 6 గంటల సమయం వరకు 5 గ్రహములు అనగా రవి ,చంద్రుడు, గురువు, శుక్రుడు, బుధుడు, ఒకే రాసి, ఒకే డిగ్రీ ల యందు ఉండుట అలా ఒకే రాసి, ఒకే డిగ్రీ లో ఉంటె జరుగు శుభ, శుభ ఫలితాలు, ప్రకృతి వైపరీత్యములు, క్రిమికీటక అభివృద్ది ,రాజకీయముగా ,పెనుమార్పులు, శాంతి భద్రతలు లోపించుట, అశాంతి తో ప్రజానీకం భాధలు పడుట, చట్ట వ్యతిరేఖ పనుల జరుగుట ఇలాంటివి ఎన్నొ చూచుట, భాద పడుట జరుగును కావున ఈ విదముగా పరిణమిల్లు ప్రకృతి సంబంధ విపత్తుల నుండి బయట పడి అందరు సుఖ సంతోషాల తొ విరాజిల్లాలి అంటే ఎకైక మార్గం ప్రకృతి ని శాంత పరచాలి ఇది ఎలా సాధ్యం ,అంటే మన పూర్వికులు లోక కల్యాణార్థం వారి వారి జీవితాలను త్యాగం చూసి ప్రకృతి అనుకూలత కొరకు మానవాళి మనుగడకు ముప్పు లెని కొన్ని అబ్బుత మైన మార్గాలను సుంచించారు వాటిలో

అతి ముఖ్యమైనది య్ఞ యాగాదులు, య్ఞ ,యాగాదులు నిర్వహించడం, వాటి ద్వరా ప్రకుతికి అనుకుల మైన హవిస్సులు సమర్పించడం వలన ,ప్రకృతి కోపించకుండా మాన వాళికి మెరుగ్గైన ఫలితాలు పొందవవచ్చు. ఉదాహరణకు మనందరికి పరిచయమైన మేఘో మధనం,అనగా ప్రకృతిని మెప్పించి హైన్దవ సనాతన ధర్మాలలో సూచించిన క్రియ విధానములతో అప్పటికప్పుడు వర్షాలను సృష్టించడం, ఇటువంటి వార్తలను మనమందం పత్రికల ద్వారాను, మీడియా మాధ్యమాల ద్వారా విన్న విషయం లోక విదితమే, కావున ప్రతి సమస్యకు ఒక చక్కటి పరిష్కారమార్గం కలదు కావున లోక కల్యాణార్థమై పంచగ్రహ కూటమి రొజు పూర్తి అమవాస్య ఘడియలలొ సంభవించును మరియు శనీశ్వర జయంతి మరియు శని, కుజల వీక్షణ ప్రభావం వలన, వాహన ప్రమాదాలు, హృదయ రోగ సంబంధ పరంగా కొన్ని అనూహ్య పరిస్తితి, మరియు చట్ట వ్యతిరేక సంఘటనలు, రాజకీయ పెనుమార్పులు, సంభవించును కావున వీటిఅన్నిటి ని అధిగమించి శుభ ఫలితాల కొరకు యొగి మహేశ్వరానంద స్వామిజి ఆధ్వర్యంలో ఎ.టీ అగ్రహారం శ్రీ విశ్వకర్మ పీఠం నందు మహదేవునకు ప్రీతి కరమైన మహన్యాస పూర్వక రుద్ర నమకచమక పంచ సూక్త సహిత రుద్రబిషేకం, మరియు నవగ్రహ శాంతి హెూమం, రుద్రహెూమం, తోబాటు ఎవ్వరు మృత్యువు పాలు కాకుండ శ్రీ మహ మృత్యుంజయ పాశుపత రుద్ర హెూమం నిర్వహించబడును కావున లోక కల్యాణార్థమై నిర్వహించు కార్యక్రమాల నందు అసక్తి, భగవంతుని యందు భక్తి, విశ్వాసం, నమ్మకం కలిగిన ప్రతి ఒక్కరూ పాల్గొని తమ తమ గోత్రనామాలోతో పూజ చెయవచ్చు అని వివరములకు 8466999928 8466999948 యొగి మహేశ్వరానంద స్వామిజి శ్రీ విశ్వకర్మ పీఠం ఎ.టీ అగ్రహారం రైల్వే ట్రాక్ రోడ్ 0 లైను మునిసిపల్ బావి సెంటర్ వద్ద నేరుగా సంప్రదించగలరు.

# ఆంధ్రప్రదేశ్ కోసం ఒక రాజకీయ యజ్ఞమే చేసిన పవన్ కల్యాణ్



వినుకొండ,జూన్ 3 (ఆంధ్రపత్రిక) : పవన్ కల్యాణ్ కీలకపాత్ర కూటమి విజయంలో ఆంధ్ర రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన జనసేన జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు కృషి ఫలించబోతుంది. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఓటు చీలనివ్వనంటూ చెప్పిన మాట నిలబెట్టుకున్న జనసేనాని వైసీపీ ఊసే లేని ఆంధ్రప్రదేశ్ కోసం ఒక రాజకీయ యజ్ఞమే చేసిన పవన్ కల్యాణ్ జూన్ 4 నుంచి రాష్ట్రానికి మంచిరోజులు వినుకొండ జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు

# అంజమ్మ దశదిన కర్మలకు హాజరైన ఎమ్ఎల్ ఏ గొట్టిపాటి రవికుమార్



కొరిశపాడు ,జూన్ 3 (ఆంధ్రపత్రిక ) : అద్దంకి ఎమ్ ఎల్ ఏ గొట్టిపాటి రవికుమార్ మండల కేంద్రమైన కొరిశపాడు అంబేద్కర్ నగర్ లో గతనెల 24వ తేది గుండెపోటుతో మరణించిన గోగులమూడి అంజమ్మ దశ దిన కార్యక్రమానికి హాజరై అంజమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ,తో పాటు స్థానిక తెలుగు దేశంపార్టీ నేతలు మాజీ సర్పంచ్ గొల్ల శ్రీనివాసరావు, పాలేటి నాగయ్య, ఎంపీటీసీ చేగొండి అమర్ నాధ్ రావూరి రవికుమార్,, యెడం భవాని ప్రసాద్ రెడ్డి మండల స్థాయి నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు. తదితరులు.

# ఉత్తమ సేవలను గుర్తించి కానిస్టేబుల్ అప్పికొండ నూకరాజుకు ఎస్పీ సత్కారం

రౌతులపూడి,జూన్ 3 (ఆంధ్రపత్రిక ) : మండల కేంద్రమైన రౌతులపూడిలో సార్వత్రిక ఎన్నికల బందోబస్తులో ఉత్తమ సేవలు అందిం చిన రౌతులపూడి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ అప్పికొండ నూకరాజు ను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సత్కరించారు. అంతేకాకుండా డిపార్ట్మె ంట్లో అధికారులు ఆదేశాల మేరకు ఎన్నికల బందోబస్తులో ఉత్తమ సేవలను అందించిన కానిస్టేబుల్ నూకరాజుకు ఎస్పీ సతీష్ కుమార్ చేతుల మీదగా ప్రశంస పత్రం మరియు నగదు అందుకున్నారు. ఈ సందర్భంగా రౌతులపూడి ఎస్సై అబ్దుల్ నబీ నూకరాజుకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.



# కౌంటింగ్ సందర్భంగా మీడియా ప్రతినిధులకు గ్యాలరీ ఏర్పాటు




కొరిశపాడు మే3 ( ఆంధ్రపత్రిక): బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో మీడియా ప్రతినిధులకు కళాశాల ఆవరణలోని ప్రధాన గేట్ కుడి ప్రక్కనే వున్న ఎగ్జామినేషన్ బిల్డింగ్ లో మీడియా సెంటర్ ఏర్పాటు చేయడమైనదని జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి కలెక్టర్ రంజిత్ బాషా తెలియజేశారు ఎన్నికల కమీషన్ చే జారీ చేయబడిన కౌంటింగ్ మీడియా అథారిటీ లెటర్(పాస్)లు మెయిన్ గేటువద్ద చూపించి మీడియాసెంటర్ కు రావలెనని తెలిపారు మీడియాసెంటర్ వరకు మాత్రమే సెల్ ఫోన్ లు కెమెరా లు అనుమతించబడును.మీడియా సెంటర్ వద్ద, విశ్రాంతి ఇంటర్నెట్ టీవీ త్రాగునీరు, ,టీ,స్నాక్స్,భోజనం ఏర్పాటు చేయచేయడమైనది కావున 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమైన తరువాత బ్యాచ్,బ్యాచ్లుగా కౌంటింగ్ హాల్ కు వెళ్లి రావచ్చుని రిటర్నింగ్ అధికారులు తెలిపారు.ఒక బ్యాచ్ వచ్చిన తరువాత మరో బ్యాచ్ ను కౌంటింగ్ హాల్ లోకి పంపబడునని ప్రతి రౌండ్ లో కౌంటింగ్ ముగిసిన అనంతరం సమాచారం సేకరించి మీడియా వారికి అందించడానికి 6 నియోజక వర్గాలకు 6 మంది సమాచార పౌర సంబంధ శాఖ సిబ్బందిని నియమించడం జరిగిందని రిటర్నింగ్ అధికారులు అందించిన రౌండ్ వారి ఫలితాల సమాచారం ను కౌంటింగ్ సెంటర్ నుండి మీడియా గ్రూపు లోకి షేర్ చేయవచ్చుని తెలిపారు.. ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు ఎన్నికల కమిషన్ ని బంధనలను పాటిస్తూ సహకరించ వలసినదిగా కోరడమైనది.

# కూలడానికి సిద్ధంగా ఉన్నా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్



కొరిశపాడు మే3 ( ఆంధ్రపత్రిక):మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అంబేద్కర్ నగర్ ఎదురుగా రహదారి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కూలి పోవడానికి సిద్ధంగా ఉన్నది. కొరిశపాడులో గల 33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి నిరంతరము విద్యుత్ సరఫరా అవుతూ ఉంటుంది రహదారి అంచున ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్ మండలం కార్యాలయం నుండి మేదరమెట్ల వైపు వెళ్లేదారిలో వంద మీటర్ల దూరం లోనే ఎడమవైపున ఉన్నది. నిత్యం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ రహదారి వెంబడి ప్రయాణిస్తుంటారు నిరంతరం పర్యవేక్షణ చేయవలసిన విద్యుత్ లైన్ మాన్ లైన్ ఇన్స్పెక్టర్ ఏ విద్యుత్ అధికారి కూడా ఇంతవరకు ట్రాన్స్ఫారం వైపు కన్నెత్తి. కూడా చూడలేదు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ఫా రమును సరిచేసి కొత్త దిమ్మె నిర్మించవలసిన కోరుతున్నారు

# 8 నుంచి పొన్నూరు కళా పరిషత్ నాటక పోటీలు



పొన్నూరు జూన్ 3 (ఆంధ్రపత్రిక) : పొన్నూరు కళా పరిషత్ వారి అధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 23వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటికల పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు జరుగుతాయన్నారు.ప్రతిరోజు రాత్రి 7 గంటల నుండి నాటిక పోటీలు ప్రారంభమవుతాయి. కళాభిమానులు, కళాపోషకులు, ప్రేక్షకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనవి కోరారు. ఈ సందర్భంగా కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఏ.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 150 సీట్లతో చంద్రబాబుకి పట్టం కట్టబోతున్నారు

**వైసీపీ నేతలు కౌంటింగ్ కు కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు- భూ కబ్జా రాయుడు బొల్లా పాలన ఎప్పుడు పోతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని జీవీ విమర్శించారు-మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లిఖార్జునరావు.**



వినుకొండ,జూన్ 3 (ఆంధ్రపత్రిక) : పట్టణంలోని టీడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే లు జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లిఖార్జునరావు లు విలేకరుల సమావేశం నిర్వహించారు.జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... రాష్ట్రానికి పట్టిన దరిద్రం రేపటి తో తొలిగి పోతుందన్నారు.ఎన్ డి ఏ కూటమి కి 150 పైగా సీట్లు వస్తాయని ఎగ్జిట్ పోల్స్ సర్వే లు చెప్పాయన్నారు. అధికారులను బయపిస్తున్న సజ్జల రామకృష్ణ, పేర్ని నాని ని జైలులో వేయాలన్నారు,భూ కబ్జా రాయుడు బొల్లా పాలన ఎప్పుడు పోతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని జీవీ విమర్శించారు.

# కౌంటింగ్ ప్రక్రియ సర్వం సిద్ధం

## కౌంటింగ్ సన్నద్ధంపై నలుగురు ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో సమీక్ష - కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. కే. మాధవీలత



కోరుకొండ, జూన్ 3 (ఆంధ్రపత్రిక) : సార్వత్రిక ఎన్నికలు - 2024 కౌంటింగ్ విజయవంతంగా నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులు పూర్తి స్థాయిలో సిద్ధంగా వున్నామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. కే. మాధవీలత పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలు - 2024 భాగంగా నన్నయ్య యూనివర్సిటీలో కౌంటింగ్ ఏర్పాట్లు, ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లుపై కౌంటింగ్ పరిశీలకులు రిటర్నింగ్ అధికారులతో అంశాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. మాధవీలత మాట్లాడుతూ, జూన్ 4వ తేదీ మంగళవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం రిటర్నింగ్ అధికా రులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు, మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటిస్తూ నన్నయ్య యూనివర్సిటీ ఏర్పాటు చేసిన పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 17 కౌంటింగ్ కేంద్రాల వద్ద అత్యంత పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, 160 పైగా సీసీ కెమెరాల ఏర్పాటు చేశామ న్నారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత చేపట్టాల్సిన నివేదికలు పంపడం తదితర కార్యకలా పాలపై అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. సజావుగా కౌంటింగ్ ప్రక్రియను చేపట్టేందుకు సంసిద్ధంగా చేశామ న్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ప్రకారం నడుచుకోవాలని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు , ఏజెంట్స్ స్పష్టం చేశామన్నారు. ఈసందర్భంగా కౌంటింగ్ పరిశీలకులు కే. బాల సుబ్రహ్మణ్యం, కమల్ కాంత్ సరోఛ, బీ జైకుమార్ కందయాత్ రాయ్, టాన్ సింగ్ జి. మోమిన్ లు వారికి సంబంధించిన నియోజక వర్గాల వారీగా సమీక్ష నిర్వహించి, తగు సూచనలు చెయ్యడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విషయంలో ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ప్రణాళికా బద్ధంగా అడుగులు వెయ్యాలన్నారు.

**తూర్పు గోదావరి జిల్లాలో 17 కౌంటింగ్ కేంద్రాల వివరాలు:** అనపర్తి అసెంబ్లి నియోజక వర్గం పరిధిలో ఈవిఎమ్ ద్వారా పోలైన ఓట్లు “ఎన్ బ్లాక్” లో పార్లమెంటు సిగ్మెంట్ ఈవిఎమ్ ఓట్లు రూం నెంబర్ 215 ,216 (14 టేబుల్స్), అసెంబ్లి సిగ్మెంట్ ఈవిఎమ్ ఓట్లు 218 , 218 ఏ (14 టేబుల్స్) , పోస్టల్ బ్యాలెట్ ఓట్లు (2 టేబుల్స్) .. రాజానగరం అసెంబ్లి నియోజక వర్గం పరిధిలో ఈవిఎమ్ ద్వారా పోలైన ఓట్లు “ఇంజనీరింగ్ వర్క్ షాప్ భవనం దిగువ అంతస్తు” లో పార్లమెంటు సిగ్మెంట్ ఈవిఎమ్ ఓట్లు (14 టేబుల్స్) , అసెంబ్లి సిగ్మెంట్ మొదటి అంతస్తులో ఈవిఎమ్ ఓట్లు (14 టేబుల్స్) , పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొదటి అంతస్తులో 4 టేబుల్స్..రాజమండ్రి సిటీ అసెంబ్లి నియోజక వర్గం పరిధిలో ఈవిఎమ్ ద్వారా పోలైన ఓట్లు “ఎన్ బ్లాక్ - ఈస్ట్ వింగ్” లో పార్లమెంటు సిగ్మెంట్ ఈవిఎమ్ ఓట్లు రూం నెంబర్ 317 (14 టేబుల్స్) , అసెంబ్లి సిగ్మెంట్ ఈవిఎమ్ ఓట్లు రూమ్ నంబర్ 320 , 321 లలో (14 టేబుల్స్ )పోస్టల్ బ్యాలెట్ ఓట్లు రూమ్ 319 లో (6 టేబుల్స్)రాజమండ్రి రూరల్ అసెంబ్లి నియోజక వర్గం పరిధిలో ఈవిఎమ్ ద్వారా పోలైన ఓట్లు “ఎన్ బ్లాక్” లో పార్లమెంటు సిగ్మెంట్ ఈవిఎమ్ ఓట్లు రూం నెంబర్ 119 (14 టేబుల్స్) , అసెంబ్లి సిగ్మెంట్ ఈవిఎమ్ ఓట్లు 111 ,112 రూమ్స్ లో (14 టేబుల్స్ ) , పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 113 రూమ్ లో(5 టేబుల్స్) కొవ్వూరు (ఎస్సి) అసెంబ్లి నియోజక వర్గం పరిధిలో ఈవిఎమ్ ద్వారా పోలైన ఓట్లు “ఎన్ బ్లాక్ 2వ అంతస్తు” లో పార్లమెంటు సిగ్మెంట్ ఈవిఎమ్ ఓట్లు రూం నెంబర్ 314 లో (14 టేబుల్స్ ) , అసెంబ్లి సిగ్మెంట్ రూమ్స్ 315 , 316 లలో ఈవిఎమ్ ఓట్లు (14 టేబుల్స్ ) , పోస్టల్ బ్యాలెట్ ఓట్లు (4 టేబుల్స్) నిడదవోలు అసెంబ్లి నియోజక వర్గం పరిధిలో ఈవిఎమ్ ద్వారా పోలైన ఓట్లు “ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ దిగువ అంతస్తు” లో పార్లమెంటు సిగ్మెంట్ ఈవిఎమ్ ఓట్లు రూం నెంబర్ సి సి 101 /ఏ లో (14 టేబుల్స్ ) , అసెంబ్లి సిగ్మెంట్ రూమ్స , లలో ఈవిఎమ్ ఓట్లు సీసీ 108/ఏ (14 టేబుల్స్ ) , పోస్టల్ బ్యాలెట్ ఓట్లు (3 టేబుల్స్) గోపాలపురం అసెంబ్లి నియోజక వర్గం పరిధిలో ఈవిఎమ్ ద్వారా పోలైన ఓట్లు “ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ మొదటి అంతస్తు” లో పార్లమెంటు సిగ్మెంట్ ఈవిఎమ్ ఓట్లు ఉత్తరం వైపు కాన్ఫరెన్స్ హాలు లో (14 టేబుల్స్ ) , అసెంబ్లి సిగ్మెంట్ దక్షిణం వైపు కాన్ఫరెన్స్ హాలులో ఈవిఎమ్ ఓట్లు (14 టేబుల్స్ ) , పోస్టల్ బ్యాలెట్ ఓట్లు (2 టేబుల్స్) తదితర వివరాలను వెల్లడించారు.

## ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లి ఏర్పాట్లు పరిశీలించాం. జూన్ 4న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్, 8.30 నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈసారి పోస్టల్ బ్యాలెట్లు ఎక్కువగా వచ్చాయి. వీటికి ప్రత్యేక కౌంటర్లు ఉంటాయి. రాష్ట్రానికి 119 మంది అబ్జర్వర్లను ఈసీ నియమించింది. ప్రతి కౌంటింగ్ హాలులో కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారు. ప్రతి సెంటర్‌లో మీడియా రూమ్ ఏర్పాటు చేశాం. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నాం. ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా భద్రతా బలగాలను మోహరిస్తున్నాం. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠ భద్రత ఉందని ఎంకే మీనా తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ఓట్లతోపాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్లను మంగళవారం లెక్కించనున్నారు. అందుకోసం ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో ఏపీ ఈసీ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. కౌంటింగ్ కేంద్రంలో మరో ఏజెంట్‌కు నియమించుకొనేందుకు రాజకీయ పార్టీలకు ఈసీ అనుమతి ఇచ్చింది. రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద మరో ఏజెంట్‌ను నియమించు కోవచ్చని ఆ యాపార్టీలకు ఈసీ సూచించింది. అభ్యర్థి లేని సమయంలో మొత్తం ఓట్ల లెక్కింపు పక్రియను పరిశీలించేలా సదరు ఏజెంట్‌కు ఈసారి అవకాశం కల్పించినట్లు ఈసీ స్పష్టం చేసింది.

## ఎపి రాజధాని ఏది..?

(మొదటిపేజీ తరువాయి)

రాజధాని గడువు ముగిసింది. ఏపీ పునర్విభజన చట్టం- 2014లోని సెక్షన్ 5 ప్రకారం జూన్ 2, 2014 నుంచి హైదరాబాద్‌ను ఏపీ, తెలంగాణకు 10 ఏళ్లపాటు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా కేంద్రం ప్రకటించింది కేంద్రం. ఆ గడువు పూర్తి కావటంతో తెలంగాణకు ఇక నుంచి హైదరాబాద్ శాశ్వత రాజధానిగా ఉండనుంది. అయితే విభజన చట్టంలోని సెక్షన్-8 ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని ప్రాంతంలో పౌరుల ప్రాణ, ఆస్తి, రక్షణ, భద్రతను కాపాడే బాధ్యతను గవర్నర్‌కు అప్పగించారు. ఇప్పుడీ గడువు ముగియడంతో ఈ బాధ్యతను ప్రభుత్వం చూసుకుంటుంది. ఏపీకి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2015లోనే అమరావతిని రాజధానిగా ప్రకటించి పాలన అందించారు. 2019లో అధికారాన్ని చేజిక్కించుకున్న వైఎస్ జగన్ మూడు రాజధానులు ప్రకటించినప్పటికీ.. అమరావతి కేంద్రంగానే పాలనను కంటిన్యూ చేశారు. ఈ పదేళ్ల కాలంలో పాలన కోసం హైదరాబాద్‌లోనూ పలు భవనాలను ఏపీకి కేటాయించారు. రాజ్‌భవన్‌కు సమీపంలో ఉన్న లేక్‌వ్యూ అతిథి గృహాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి కేటాయించారు. ఇప్పుడు హైదరాబాద్ లో ఏపీకి కేటాయించిన కొన్న భవనాల భవిష్యత్తుపై సందిగ్ధత నెలకొంది. ఈక్రమంలో ఎపిలో కొత్తగా ఏర్పడే ప్రభుత్వం అమరావతిని నిర్మిస్తే సమస్య తీరుతుంది. లేదా జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే..విశాఖ రాజధాని కానుంది. ఇందులో ఏది జరుగబోతోందన్నది నేటి ఫలితాలను బట్టి తేలనుంది.

## పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారం..

(మొదటిపేజీ తరువాయి)

వైకాపా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం.. ఆ పార్టీ పిటిషన్‌ను తోసిపుచ్చింది. పోస్టల్ బ్యాలెట్ల ఓటరు డిక్లరేషన్‌కు సంబంధించిన 'ఫాం-13ఏ' పై అటెస్టింగ్ అధికారి సంతకం ఉంటే చాలు, ఆయన పేరు, హోదా, అధికారిక ముద్ర (సీలు) లేకపోయినా ఆ ఓట్లు చెల్లుబాటవుతాయంటూ కేంద్ర ఎన్నికల సంఘం మే 30న జారీచేసిన ఉత్తర్వులపై వైకాపా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆ పార్టీ ఆదివారం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేయాలని కోరుతూ ఆ పార్టీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అధికార పార్టీ వాదనలను తిరస్కరిస్తూ జూన్ 1న తీర్పు చెప్పింది. ఎన్నికల పక్రియ ప్రారంభమైన తర్వాత అందులో జోక్యం చేసుకోవడానికి వీల్లేదని, పిటిషనర్‌కు ఏదైనా అభ్యంతరం ఉంటే ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని స్వేచ్ఛనిస్తూ జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ న్యాపతి విజయ్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ వైకాపా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఇదే అంశంపై విశాఖ తూర్పు తెదేపా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు. ఈ కేసులో ఏదైనా ఉత్తర్వులు జారీచేసే ముందు కోర్టు తన వాదనలు కూడా వినాలని కోరుతూ ఆయన ఈ పిటిషన్ ఫైల్ చేశారు.

## పిన్నెల్లికి సుప్రీం షాక్..

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చింది. ఆయనపై ఆంక్షలు విధించింది. ఓట్ల లెక్కింపు రోజు కౌంటింగ్ కేంద్రంలోకి పిన్నెల్లి వెళ్లొద్దని ఆదేశించింది. పాల్వాయిగేటు తెదేపా పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు ఇటీవల దాఖలు చేసిన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ జరిపింది. అనంతరం సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 6 వరకు పిన్నెల్లిని అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఇచ్చిన వెసులుబాటు ఎత్తివేయాలని శేషగిరిరావు పిటిషన్లలో పేర్కొన్నారు. ఈవీఎం ధ్వంసంతో పాటు హత్యాయత్నం చేశారని.. తనకు ప్రాణహాని ఉందని తెలిపారు. కౌంటింగ్ రోజు కూడా ఆయన హింసకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. మరోవైపు చంద్రగిరి వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. చంద్రగిరి నియోజకవర్గంలో ఫారం 17ఏ, ఇతర డాక్యుమెంట్ల విషయాన్ని మరోసారి పరిశీలించాలని.. నాలుగు కేంద్రాల్లో రీపోలింగ్ జరపాలని ఆయన పిటిషన్ వేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీనిలో జోక్యం చేసుకునేందుకు కారణాలేమీ కనిపించట్లేదని పేర్కొంది. పోలింగ్ రోజు చంద్రగిరి నియోజకవర్గంలో నాలుగు పోలింగ్ బూత్‌లో అక్రమాలు జరిగాయని మోహిత్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు.

## భారీగా పెరిగిన టోల్ చార్జీలు

(మొదటిపేజీ తరువాయి)

భారం తప్పడం లేదన్నారు. కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీ రూ.5 పెరగగా.. బస్సులు, ట్రక్కులు ఒక వైపు ప్రయాణానికి 25 రూపాయలు, రెండు వైపులా ప్రయాణానికి 35 రూపాయలు పెరిగాయి. భారీ సరకు రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ. 35, రెండు వైపులా కలిసి రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని వాహనాలకు 25 శాతం రాయితీ లభిస్తుంది. స్థానికుల నెలవారీ పాస్‌పైనా రూ.10 పెంచడంతో.. నెలవారీ పాస్ రేట్ రూ.330 నుంచి 340కి పెరిగింది. ఔటర్ రింగ్ రోడ్డు టోల్ ఛార్జీలు సైతం పెరిగాయి. ఆర్థిక సంవత్సరం 2024 -25 కి సంబంధించి టోల్ చార్జీలను సగటున ఐదు శాతం పెంచుతున్నట్లు ఐఆర్‌బీ ఇన్ఫ్రా సంస్థ ప్రకటించింది. హెచ్‌ఎండిఏ పరిధిలో ఉన్నటువంటి హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్‌ఆర్ ను ఐఆర్బి సమస్త గత ఏడాది 30 ఏళ్ల వరకు లీజుకు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే నిబంధన ప్రకారం ఐదు శాతం వరకు టోల్ చార్జీలను పెంచుకునేటటువంటి వెలుసు బాటు ఉంది. ఇందులో భాగంగానే కొత్త ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. వివిధ రకాల వాహనాలను 6 క్యాటగిరీలోగా విభజించి చార్జీలను నిర్ణయించారు.

## 4వేల కోట్లపై ఆంక్షలు విధించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల సంఘంనకు లేఖ రాశారు. ఈ మేరకు ఆయన లేఖను విడుదల చేశారు. అప్పులపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీకే దాటివేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది చేసిన అప్పుల్లో ఎక్కువ శాతం అప్పులు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాతే చేశారని తెలిపారు. చేసిన అప్పులను బినామీ కాంట్రాక్టర్లకు, కంపెనీలకు బిల్లుల రూపంలో చెల్లించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపిం చారు. ఆర్.బి.ఐ ప్రకటన ఆధారంగా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.4,000 కోట్ల అప్పులకు ధరఖాస్తు చేసిందని పేర్కొన్నారు. ముందు బిల్లులు ముందే చెల్లించాలన్న సిఎఫ్ఎంఎస్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇప్పుడు తెస్తున్న రూ.4 వేల కోట్లు అప్పులు సైతం కాంట్రాక్టర్లకు చెల్లించాలని చూస్తున్నారని తెలిపారు. జూన్ 4న ఎన్నికల ఫలితాల రానున్న నేపధ్యంలో అధికారం కోల్పోతున్న ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో అప్పులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని ఎన్నికల ఫలితాలు విడుదలయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎటువంటి అప్పులు, చెల్లింపులు చేయకుండా అడ్డుకోవాలని ఆయన కోరారు. ఇష్టానుసారం అప్పులు చేసేందుకు సహకరిస్తూ.. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న అధికారులపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అచ్చెన్న డిమాండ్ చేశారు.

## తొలిఫలితం నరసాపురం, కొవ్వూరు

**అమరావతి, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల ఓట్లతోపాటు.. అసెంబ్లీ ఎన్నికల ఓట్లను సైతం మంగళవారం లెక్కించనున్నారు. అందుకోసం ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం, కోవ్వూరు అసెంబ్లీ స్థానాలు ప్రకటన వెలువడనుంది. ఉదయం 8.00 గంటలకు ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభం కానుంది. అందులోభాగంగా తొలుత పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించనున్నారు. అనంతరం 8.30 గంటలకు ఈవీఎంల కౌంటింగ్ ప్రారంభించనున్నారు.అయితే రాష్ట్రంలోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాల నుంచి 2,387 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అలాగే 25 లోక్‌సభ స్థానాల నుంచి 454 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అయితే తొలి ఫలితాలుగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం, కోవ్వూరు అసెంబ్లీ స్థానాలు ప్రకటన వెలువడనుంది. ఈ రెండు అసెంబ్లీ స్థానాల్లో 13 రౌండ్ల కౌంటింగ్‌తో పలితం వెల్లడికానుంది. అలాగే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రంపచోడవరం, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గాల్లో తుది ఫలితంగా వెలువడనుంది. ఈ రెండు నియోజకవర్గాల్లో 29 రౌండ్ల కౌంటింగ్‌తో తుది ఫలితంగా వెలువడనుంది.

# నేడే ఎన్నికల ఫలితాలు

(మొదటిపేజీ తరువాయి)




కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసింది. ఎన్నికల ముగింపుపై ఈసీ ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలో చరిత్రాత్మక ఎన్నికలు జరిగాయని రాజీవ్‌కుమార్ అన్నారు. ఓటింగ్‌లో భారత్ వరల్డ్ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఓటేసిన ప్రతి ఒక్కరికీ మేం ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్, మహిళా ఓటర్లకు సెల్యూట్ చేశారు. దేశవ్యాప్తంగా 64.20 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని సీఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ అని పేర్కొన్నారు. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ అని చెప్పారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారని తెలిపారు. 31.2 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పారు. ఈ ఎన్నికలను 68,763 బృందాలు పర్యవేక్షించాయని.. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4 లక్షల వాహనాలను ఉపయోగించామని తెలిపారు. 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదని చెప్పారు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా.. ఈసారి ఆ సంఖ్య 39కి తగ్గిందన్నారు. అందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల పోలింగ్ జరిగిందని తెలిపారు.గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైందని సీఈసీ తెలిపారు. అక్కడ 58.58 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇక ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నామని వెల్లడించారు. రూ.10వేల కోట్ల నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయని పేర్కొన్నారు. తాజా ఎన్నికల్లో మొత్తం 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ కావడం విశేషం. దేశవ్యాప్తంగా మంగళవారం కౌంటింగ్ జరగనుంది.. సాయంత్రం నాటికి పూర్తిస్థాయిలో ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో ఓట్ల లెక్కింపు ఉత్కంఠ రేపుతోంది.. అయతే.. ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన హింసతో ఏపీవ్యాప్తంగా పెద్దఎత్తున కేంద్ర బలగాల మోహరించారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో కౌటింగ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కా చర్యలు చేపట్టారు. భారీగా బలగాలను మొహరించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్‌లు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నారు. అంతేకాకుండా.. సీఎం జగన్, చంద్రబాబు నివాసాలు, పార్టీల ఆఫీసుల దగ్గర భద్రత పెంచారు. ఏపీవ్యాప్తంగా కొనసాగుతున్న కార్డన్ సెర్చ్ నిర్వహించి నగర బహిష్కరణ వేటు వేశారు.

## ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు రాక..

(మొదటిపేజీ తరువాయి)

సీఎం నినాదాలతో ఎన్టీఆర్ భవన్ మార్మోగిపోయింది. సంబరాలు రేపు చేసుకుందామని.. శక్తిని అప్పుడే ఖర్చు చేసుకోవద్దంటూ శ్రేణులతో చంద్రబాబు చమత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ బ్యాకాఫీస్‌లో పనిచేసిన నేతలను చంద్రబాబు అభినందించారు. సైకిల్ దినోత్సవం సందర్భంగా తెదేపా అధినేత చంద్రబాబు ట్విటర్‌లో తాను సైకిల్ తొక్కుతున్న ఫొటోను పంచుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. తెదేపా గుర్తు కూడా సైకిల్ కావడంతో.. సైక్లింగ్ వ్యక్తులకు, సమాజానికి మంచిదని అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు పోలీసులు గౌరవ వందనం పలికారు. 'జై చంద్రబాబు.. సీఎం చంద్రబాబు' అంటూ పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. సందర్శకులు, పార్టీ నేతలు, కార్యకర్తలతో టీడీపీ కేంద్ర కార్యాలయం సందడి వాతావరణంగా మారింది. ఈ సందర్భంగా పార్టీ బ్యాకాఫీస్‌లో పనిచేసిన నేతలను చంద్రబాబు అభినందించారు. ఎన్నికల్లో తన పర్యటనలు కోఆర్డినేట్ చేసిన బృంద సభ్యులను అభినందించారు. ప్రచారంలో భాగంగా రోజుకు 3 నుంచి 5 కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొనేలా ఈ బృందం సమన్వయం చేసింది. బాగా కష్టపడి పని చేశారంటూ బృంద సభ్యులను తన నివాసంలో చంద్రబాబు అభినందించారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు ట్విటర్‌లో తాను సైకిల్ తొక్కుతున్న ఫోటోను పంచుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ గుర్తు కూడా సైకిల్ కావడంతో.. సైక్లింగ్ వ్యక్తులకు, సమాజానికి మంచిదని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్‌కు మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉండటంతో నేతలు అలర్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో టీడీపీ కీలక నేతలకు పలు సూచనలు, సలహాలు చంద్రబాబు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థులతో పాటు ఏజెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశర చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక ఏపీలో ఎన్డీయే కూటమిదే విజయమని మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే పోస్టల్ బ్యాలెట్ విషయంలో వైసీపీ చేస్తున్న రాద్ధాంతం అంతా ఇంతా కాదు. అ విషయంలో టీడీపీ పలు జాగ్రత్తలు తీసుకుంటుంది.

## బెంగళూరు పోలీసుల అదుపులో నటి హేమ

హైదరాబాద్, **జూన్ 3 (ఆంధ్రపత్రిక):** బెంగళూరు రేవ్ పార్టీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ నటి హేమను బెంగళూరు పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. సోమవారం నాలుగు గంటల సమయంలో హైదరాబాద్‌కు వచ్చిన బెంగళూరు సీసీబీ పోలీసులు హేమను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. అయితే హేమను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. మంగళవారం నాడు ఆమెను కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత నెల 20న బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో హేమ పాల్గొన్న సంగతి తెలిసిందే. అయితే.. అబ్బే తాను పాల్గొనలేదని, అదంతా ఫేక్ అని నానా రచ్చ చేసింది. ఆ తర్వాత ఫొటోలతో సహా పోలీసులు రిలీజ్ చేయడంతో కంగుతిన్న హేమ.. ఎట్టకేలకు ఒప్పేసుకుంది. ఈ క్రమంలోనే పార్టీకి హాజరైన అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేయడం.. ఇందులో హేమతో పాటు మొత్తం 86 మందికి, అందులోనూ తెలుగు వారందరికీ పాజిటివ్ వచ్చింది. అప్పడిక రంగంలోకి దిగిన పోలీసులు పాజిటివ్ వచ్చిన వారందరికీ నోటీసులు ఇవ్వడం.. విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. ఆ సమయంలో తనకు వైరల్ ఫీవర్ వచ్చిందని.. విచారణకు హాజరుకాలేనని కొద్దిరోజులు సయం కావాలని హేమ అడిగింది. సమయం ఇచ్చినప్పటికీ విచారణకు రాకపోవడంతో బెంగళూరు నుంచి వచ్చి అదుపులోనికి తీసుకున్నట్లు తెలుస్తోంది.

## సోషల్ మీడియా వేదికగా హెచ్చరికలు..

(మొదటిపేజీ తరువాయి)

హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలని డీజీపీ స్పష్టం చేశారు. కౌంటింగ్ తర్వాత మీ అంతు చూస్తామంటూ కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థి శిబిరాలకు సవాలు విసురుతూ సమాజంలో అశాంతి సృష్టిస్తున్నారన్నారు. మరి కొందరు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఉద్రిక్తలు సృష్టిస్తున్నారని.. అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హరీష్ కుమార్ గెప్తా హెచ్చరించారు. వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని డీజీపీ హెచ్చరించారు. రౌడీ షీట్లు ఓపెన్ చేయటం, పీడీ యాక్ట్ ప్రయోగించడం వంటి కఠిన చర్యలు ఉంటాయని డీజీపీ హెచ్చరించారు. ఉద్రిక్తత సృష్టించే పోస్టులు ఎవరి ప్రోద్బలంతో పెడుతున్నారో కూడా విచారణ చేస్తామని ఏపీ డీజీపీ తెలిపారు. వారిని కూడా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఆ పోస్టులను, ఫోటోలను, వీడియోలను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకోవడం లేదా షేర్ చేయడం కూడా నిషిద్ధమన్నారు. గ్రూప్ అడ్మిన్‌లు కూడా అటువంటి వాటిని ప్రోత్సహించ కూడదన్నారు. ఈ మేరకు మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో ఆయన పత్రికా ప్రకటనను విడుదల చేశారు. అట్టి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. అట్టి పోస్టులు ఎవరి ప్రోద్భలంతో పెడుతున్నారో కూడా విచారణ చేస్తామనీ, అట్టివారిని కూడా ఉపేక్షించబోమని హెచ్చరించారు. పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలని హితవు పలికారు.

## ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి

(మొదటిపేజీ తరువాయి)

భారత్‌లో జరుగుతున్న సార్వ త్రిక సంగ్రామం పరిణామాలనూ యావత్ ప్రపంచం ఆసక్తిగా పరిశీలిస్తోంది. సాధారణంగా ఇక్కడి వ్యవహారాలపై అంత ప్రాధాన్యమివ్వని పాశ్చాత్య మీడియా..తాజా ఎన్నికలకు మాత్రం ప్రత్యేకంగా కవరేజీ ఇవ్వడం గమనార్హం. ఇండో-పసిఫిక్‌లో దిల్లీ కీలకం కావడం, ప్రపంచ ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందుతుండటం, అంతర్జాతీయ వేదికలపై తన వాదనలు భారత్ బలంగా వినిపించడం వంటివి ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించాయి. దీంతో ఎన్నికల కసరత్తు మొదలు.. ప్రధాన పార్టీల ప్రచారాల తీరు, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ సీఎన్ఎన్ మొదలు బీబీసీ, ఫ్రాన్స్24, అల్‌జజీరా, గ్లోబల్ టైమ్స్ వంటి అగ్రశ్రేణి మీడియా సంస్థలు పోటాపోటీగా విస్తృత స్థాయిలో కథనాలు ప్రచు రించాయి. తుది ఫలితాల కోసం ఇప్పుడు ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సార్వత్రిక సమరంలో దాదాపు 96 కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారని.. ఇది అమెరికా, ఈయూ జనాభా కంటే ఎక్కువని పేర్కొంటూ సీఎన్ఎన్ ఏప్రిల్‌లోనే కథనాలు మొదలుపెట్టింది. నిరుద్యోగం, సంక్షేమం, మౌలిక సదుపాయాల వంటి సమస్యలను ప్రస్తావించింది. ఆర్థిక వృద్ధిలో దూసుకుపోతున్నప్పటికీ.. అసమానతలూ పెరిగాయని పేర్కొంది. కన్యాకుమారిలోని వివేకానంద స్మారకం వద్ద ప్రధాని మోదీ ధ్యానం చేయడాన్ని ప్రత్యేక స్టోరీగా మలిచింది. లోక్‌సభ ఎన్నికలు భారత్‌కే కాకుండా ప్రపంచానికీ కీలకమని 'బీబీసీ' తన కథనాల్లో పలు మార్లు పేర్కొంది. ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుగా ఉన్న భారత్‌తో కలిసి పనిచేయాలని ప్రపంచ దేశాలు కోరుకుంటున్నట్లు పేర్కొంది. అరెస్టులు, ఆరోపణలు, కృత్రిమ మేధ ప్రభావాలు, ప్రచారం తీరుపై బ్రిటిష్ మీడియా అనేక కథనాలు ఇచ్చింది.సమయంలో అంతర్జాతీయ మీడియా దృష్టి మొత్తం భారత్‌పైనా కొనసాగింది.

# కవిత కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ,జూన్ 3 :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. జూన్ 7వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. మళ్లీ తిరిగి జూన్ 7న కవితపై సీబీఐ చార్జ్‌షీట్ దాఖలు చేయనున్నది. మరోవైపు ఈడీ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను జులై 3 వరకు న్యాయస్థానం పొడిగించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో కీలక అంశాలను కోర్టు ముందు ఉంచింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ పలు అభియోగాలు మోపింది. ఈ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఈడీ పేర్కొంది. రూ.192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. రూ. 100 కోట్ల ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చినట్లు చెప్పింది. కవిత డిజిటల్ ఆధారాలు ధ్వంసం చేసిందని ఈడీ పేర్కొంది. అయితే శరత్ చంద్రారెడ్డి , అమిత్ అరోరా, అరుణ్ పిళ్ళై, మనీష్ సిసోడియా, మాగుంట రాఘువరెడ్డి , మాగుంట కంపెనీ అగ్రో ఫోమ్స్‌లను చార్జ్‌షీట్‌లో చేర్చింది. మొదటగా సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మధ్యాహ్నం అధికారులు కవితను కోర్టులో ప్రవేశపెట్టారు. కాగా కోర్టులోకి వస్తున్న సందర్భంలో ఎమ్మెల్సీ కవిత 'జై తెలంగాణా, జై భారత్' అంటూ నినాదాలు చేశారు. కవిత కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు జూలై 3 వరకు పొడిగించిన సంగతి తెలిసిందే.. అయితే కవితతో పాటు మరో నలుగురిపై ఈడీ దాఖలు చేసిన ఏడో చార్జ్ షీట్ ను పరిగణలోకి తీసుకున్న కోర్టు ఆమె కస్టడీని జులై 3 వరకు పొడిగించింది. అయితే చార్జ్ షీట్ లో ఈడీ సంచలన విషయాలు బయటపెట్టింది. లిక్కర్ స్కాంలో రూ. 1100 కోట్ల నేరం జరిగిందని చార్జ్ షీట్ లో పేర్కొంది ఈడీ. ఇందులో 192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. 100 కోట్ల ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చారని పేర్కొంది.

## స్టాక్ మార్కెట్ల కొత్త రికార్డు

**ముంబయి,జూన్ 3 :** దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. మళ్లీ మోదీ ప్రభుత్వం ఖాయమన్న ఎగ్జిట్ పోల్ ఫలితాల నేపథ్యంలో మార్కెట్లలో జోష్ కనిపించింది. ఉదయం లాభాలతో మొదలై భారీ లాభాలతో ముగించాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. కేంద్రంలో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ రంకెలేసింది. దీనికి జీడీపీ గణాంకాలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు తోడవ్వడం మరింత బూస్ట్ ఇచ్చింది. దీంతో ఆరంభం నుంచి మార్కెట్లు ముగిసేవరకు అదే దూకుడు కొనసాగింది. సూచీల లాభాల పరుగుకు రికార్డులు బద్ధలయ్యాయి. మునుపెన్నడూ చూడని సరికొత్త గరిష్ఠాలను సూచీలు నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారి 76,400 మార్కును అందుకోగా.. నిఫ్టీ సైతం 23,200 ఎగువన ముగిసింది. మదుపరుల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.12.50 లక్షల కోట్ల మేర పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 76,583.29 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలోనే దాదాపు 2,700 పాయింట్లు లాభంతో ప్రారంభమవడంతో ఈ ఉత్సాహం కాసేపే అనుకున్నారు. కానీ ఎక్కడా తగ్గేదేలా అన్నట్లుగా దూకుడు సాగింది. ఇంట్రాడేలో 76738.89 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2,507 పాయింట్ల లాభంతో 76,468.78 వద్ద ముగిసింది. నిఫ్టీ 733.20 పాయింట్ల లాభంతో 24,263.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.14గా ఉంది.

## కూటమిదే విజయం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. విశాఖపట్నంలో కనకమహాలక్ష్మి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో గంటా మాట్లాడారు.ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ఫలితం రేపు రాబోతోంది. త్వరగా ఈ ప్రభు త్వాన్ని తరిమేయాలనే కసి ప్రజల్లో కనిపించింది. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ ఏకపక్షంగా కూటమిదే విజ యం అని చెప్పాయి. ఓటేసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా బస్సులు, రైళ్లలో వచ్చారు. అత్యధిక పోలింగ్ శాతం నమోదు కావడం ప్రజల నాడికి సంకేతం. ఎగ్జిట్ పోల్స్‌కు మించి కూటమి ఘన విజ యం సాధించబోతోంది. చంద్ర బాబు నాయకత్వంలో రాష్ట్రానికి పునర్వైభవం రాబోతోంది. విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో క్లీన్ స్వీప్ చేస్తున్నాం. అల్లర్లు సృష్టించేవాళ్లెవరో ప్రజలకు తెలుసు. వైకాపా ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదు. భీమిలితో పాటు రాష్ట్రంలోనూ గెలుపు కూటమిదే' అని గంటా ధీమా వ్యక్తం చేశారు.

## రైతులకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

రూ.6 వేలు అందిస్తున్నారు. నాలుగు నెలలకు రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇప్పటి వరకు 16 విడతలుగా రూ.32 వేలు అన్నదాతల బ్యాంక్ ఖాతాలో జమ అయ్యాయి. త్వరలో 17వ విడత డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. అయితే ఈ కేవైసీ చేసుకున్న అన్నదాతలకే డబ్బులు వస్తున్నాయి. సిక్కిం, అరుణాచల్‌లో నిజమైన యాక్సిస్ ఎగ్జిట్‌పోల్స్ దీంతో ఈకేవైసీ చేసుకోలేని వారికి డబ్బులు రాలేదు. కేంద్ర ప్రభుత్వం రైతులు ఈ కేవైసీ చేసుకో వడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించనుంది.జూన్ 5 నుంచి జూన్ 15 వరకు పీఎం కిసాన్ సాచురేషన్ డ్రైవ్‌ను నిర్వహించ నున్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ప్రయోజనాలను పొందడానికి ఈ డ్రైవ్ ఉపయోగపడనుంది. ఈ డ్రైవ్ లో ఈ కేవైసీ చేసుకోలేని రైతులు ఈ కేవైసీ చేసుకోవచ్చు.

# నేడు ఓట్ల లెక్కింపుకు సిద్ధమైన కౌంటింగ్ కేంద్రాలు
















## దేవరతో పోటీపడనున్న రజనీ వేట్టయాన్




అగ్ర కథానాయకుడు రజనీకాంత్తన రాబోయే సినిమాల అప్‌డేట్స్ షేర్ చేశారు. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా హిమాలయాలకు వెళ్లిన ఆయన అక్కడ సాధువులతో సమయం గడుపుతున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. తాజాగా మీడియాతో మాట్లాడుతూ అప్‌కమింగ్ సినిమాలు 'కూలీ', 'వేట్టయాన్'లకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. వేట్టయాన్' దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల కానుంది. నా పాత్ర షూటింగ్ పూర్తయింది. ఇతర నటీనటులకు సంబంధించిన కొన్ని సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. అలాగే లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' చేస్తున్నా. దాని షూటింగ్ జూన్ 10 నుంచి ప్రారంభించనున్నారు' అని తెలిపారు. తన ఆధ్యాత్మిక యాత్ర గురించి మాట్లాడుతూ.. 'ప్రతి ఏడాది ఇలా యాత్ర చేయడం వల్ల కొత్త అనుభూతి పొందుతాను. అందరికీ ఇలాంటి ప్రయాణం అవసరం. దీనివల్ల ప్రశాంతత లభిస్తుంది. దైవంపై నమ్మకం పెరుగుతుంది' అన్నారు. రజనీకాంత్ ఈ అప్‌డేట్ ఇచ్చిన దగ్గర నుంచి సోషల్ మీడియాలో 'దేవర' వర్సెస్ 'వేట్టయాన్' చర్చ మొదలైంది. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'దేవర'. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం మొదటి పార్ట్‌ను అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రం తమిళంలోనూ రిలీజ్ కానుంది. దీంతో ఆ తేదీన బాక్సాఫీస్ వద్ద పోరు ఖాయమంటున్నారు సినీ ప్రియులు. 'వేట్టయాన్' విషయానికొస్తే.. టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఇందులో అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి.




## హీరామండి.. సెకండ్ సీజన్ ప్రకటన



సంజయ్‌లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కిన 'హీరామండి: ది డైమండ్ బజార్' ఇటీవల విడుదలై సంచలనం సృష్టించింది. భారీ తారాగణంతో పీరియాడిక్ డ్రామాగా రూపొందిన ఈ వెబ్ సిరీస్ బాలీవుడ్ ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. తన సినిమాల్లాగే దీన్ని కూడా సంజయ్ చాలా గ్రాండ్‌గా తెరకెక్కించారు. ఇప్పుడీ సిరీస్‌కు సీజన్ 2ను ప్రకటించి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. మొదటి పార్ట్‌కు కొనసాగింపుగా ఏం చూపనున్నారో వివరించారు. సీజన్2 గురించి సంజయ్‌లీలా భన్సాలీ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సిరీస్ కోసం నేను 2022లో 'గంగూబాయి కాఠియావాడి' పూర్తయినప్పటి నుంచి కష్టపడ్డాను. నా తొలి సిరీస్ కావడంతో మరింత కష్టంగా అనిపించింది. బాధ్యతగా భావించి దీని పనులు మొదలుపెట్టినప్పటినుంచి బ్రేక్ లేకుండా పని చేశాను. 'హీరామండి-2'లో వేశ్యలందరూ లాహోర్ వదిలి సినీ పరిశ్రమకు వస్తారు. దేశ విభజన సమయంలో వారందరూ ముంబయి, కోల్‌కతా వెళ్లి స్థిరపడతారు. అక్కడినుంచి ఇండస్ట్రీలోకి ఎలా వచ్చారన్నది చూపనున్నా. సీజన్2లోనూ వాళ్లందరూ డ్యాన్స్ చేస్తారు. అయితే మొదటి పార్ట్‌లో నవాబుల కోసం డ్యాన్స్ చేసినవారు.. రెండో సీజన్‌లో చిత్ర నిర్మాతల కోసం చేస్తారు. ఈ కథతో ముందుకువెళ్లనున్నా. ఎప్పుడవుతుందో చూడాలి' అని తెలిపారు. ఇక సీజన్ 2 ప్రకటించడంలోనూ సంజయ్ తన మార్క్ చూపారు. 100 మంది అమ్మాయిలు అనార్కలీ డ్రెస్‌లో డ్యాన్స్ వేస్తూ.. సీజన్2 ఉన్నట్లు ఆ మూమెంట్స్‌తో తెలిపారు. ఈ వీడియోను నెట్‌ఫ్లిక్స్ షేర్ చేయగా అది అందరినీ ఆకట్టుకుంటోంది. మొదటి భాగానికి మంచి ప్రేక్షకాదరణ వచ్చిందని అందుకే రెండో దాన్ని తెరకెక్కించనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ తెలిపింది.

## అఖండ-2 విలన్‌గా సంజయ్‌దత్?

'అఖండ 2' స్క్రిప్ట్ పనుల్లో బోయపాటి బిజీబిజీగా ఉన్నారు. ఈ సినిమా కథ పూర్తి శైవత్వం నేపథ్యంలో సాగుతుందని విశ్వసనీయ వర్గాల భోగట్ట. ఇందులో విలన్ పాత్ర అత్యంత శక్తిమంతంగా రాసుకున్నారట బోయపాటి. ఆ పాత్రకోసం బాబీడియోల్, సంజయ్‌దత్‌లను కూడా కలిశారట. అయితే.. సంజయ్‌దత్ దాదాపు ఖరారైనట్టు సమాచారం. దక్షిణభారత దేశంలో శైవం ఎంత బలీయంగా ఉంటుందో, ఇక్కడి ఆలయాల ప్రాచుర్యం, వాటి ప్రభావం ఏ స్థాయిలో ఉంటుందో ఈ కథలో వివరించనున్నారట బోయపాటి. బాలయ్య, సంజయ్‌దత్‌ల పాత్రల్ని నువ్వానేనా అనేలా డిజైన్ చేస్తున్నారట. ప్రస్తుతం కె.ఎస్.రవీంద్ర దర్శకత్వంలో బాలయ్య నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అయ్యాక. బోయపాటి సినిమా ఉంటుందని తెలుస్తున్నది.



## ప్రమోషన్స్ పెంచిన కల్కి టీమ్

కల్కి' టీమ్ ప్రమోషన్స్ జోరు పెంచింది. అందులో భాగంగానే సినీ సెలబ్రిటీల పిల్లలకు గిఫ్ట్‌లు పంపుతోంది. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ' ఈ చిత్రం జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీంతోనే ప్రమోషన్స్‌ను షురూ చేసింది. సినీ సెలబ్రిటీల పిల్లలకు 'కల్కి' టీమ్ గిఫ్ట్‌లు అందుతున్నాయి. తాజాగా రామ్ చరణ్ కుమార్తె క్లీంకారకు మూవీ యూనిట్ ఓ బహుమతి అందించింది. అందులో బుజ్జి-భైరవ స్టికర్స్, బుజ్జి బొమ్మ, టీషర్ట్స్ ఉన్నాయి. క్లీంకార వాటితో ఆడుకుంటున్న ఫొటోలను ఉపాసన ఇన్‌స్టాలో షేర్ చేశారు.

## బిజీ.. బిజీగా

ప్రస్తుతం కియారా ఎంత బిజీగా ఉందో చెప్పాల్సిన పనిలేదు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన గేమ్ ఛేంజర్‌లో నటిస్తోంది. అమ్మడికిది తొలి పాన్ ఇండియా చిత్రం. ఇది హిట్ అయితే కియారా రేంజ్ అంత కంతకు రెట్టింపు అవుతుంది. ప్రాజెక్ట్ పై అంతే కాన్ఫిడెంట్ తో ఉంది. అలా గే బాలీవుడ్‌లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ తోనూ జత కడుతుంది. హృతిక్ రోషన్.. ఎన్టీఆర్ నటిస్తోన్న వార్-2లో నటిస్తోంది. ఇలా ఒకేసారి రెండు క్రేజీ ప్రాజెక్ట్‌ల్లో ఛాన్సులం దుకుంది. ఇంతవరకూ ఈ రెండు సిని మాలపైనే దృష్టి పెట్టి పనిచేసింది. బాలీవుడ్ నుంచి కొత్త అవకా వాలు వచ్చినా కంగారు పడి సైన్ చేయడం లేదు. ఏ సినిమా కమిట్ అయినా అది పాన్ ఇండియా ప్రాజెక్ట్ అవుతుందా? లేదా? అన్ని ఆలో చించుకునే సైన్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. తాజాగా ధనుష్ హీరోగా నటిస్తోన్న మరో చిత్రానికి ఎస్ చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఇది కేవలం బాలీవుడ్ చిత్రమే. ధనుష్ కథానాయకుడిగా ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో ఓ సినిమా లాక్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్‌గా కియారాని ఎంపిక చేసినట్లు సమాచారాం.



## ఎస్ఆర్ఎం డీన్‌గా ప్రొఫెసర్ సీవీ టామి



**అమరావతి, జూన్ 3 (ఆంధ్రపత్రిక):** ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ అప్లైడ్ సైన్సెస్ డీన్‌గా ప్రొఫెసర్ సీవీ టామి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని శ్రీనిధి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ప్రొఫెసర్ టామి సోమవారం ఉదయం ఏపీ ఎస్ఆర్ఎం డీన్ గా బాధ్యతలు చేపట్టారు. 1982లో కాలికట్ యూనివర్సిటీ నుంచి బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసిన ఆయన 1984లో మద్రాస్ ఐఐటీలో ఎమ్మెస్సీ ఉత్తీర్ణులయ్యారు. 1991లో ఫిజిక్స్‌లో పీహెచ్ డీ చేసిన ప్రొఫెసర్ టామి ఉద్యోగ రీత్యా జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో గడిపి విశేషమైన బోధనానుభవాన్ని గడించారు. 1998 నుంచి 2003 వరకూ ఐఐటీ ముంబయిలో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. బోధన, పరిశోధనల్లో ప్రశంసనీయమైన ప్రతిభను కనబరిచి పలు అవార్డులను అందుకున్నారు. అయస్కాంతతత్వం మరియు సూపర్ కండక్టవిటీకి సంబంధించిన విస్తృత విభాగాలలో సీవీ టామి తయారు చేసిన 160కి పైగా పరిశోధనా పత్రాలు పేరున్న జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఎంతో మంది పీహెచ్ డీ విద్యార్థులకు ఆయన మార్గనిర్దేశం చేశారు. ఇందులో చాలా మంది పోస్ట్ డాక్టోరల్ ఫెలోస్‌గా విదేశాలలో ఉన్నారు. ఏపీ.ఎస్ఆర్ఎం వర్సిటీ నూతన డీన్గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ టామికి యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మనోజ్ అరోరా, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్లు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



సాధారణ ఎన్నికలు-2024 ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావుతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, జూపూడిలోని నిమ్రా కళాశాలలో కౌంటింగ్‌కు చేసిన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా





ఇబ్రహీంపట్నం మండలం జూపూడి నిమ్రా కళాశాలలో విజయవాడ తూర్పు నియోజకవర్గం ఓట్ల లెక్కింపుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసిన నియోజకవర్గ కౌంటింగ్ అబ్జర్వర్ అనిల్ బంక

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com